

# డ్రోన్ ద్వారా తక్కువ ఖర్చుతో లాభదాయక వరి సాగు

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 18, డిసెంబర్ 2025 16 పేజీలు



# భద్రాద్రిలో.. దారుణం

## నడిరోడ్డుపై వ్యక్తి దారుణ హత్య.. అడ్డుకట్ట ఎక్కడ ..?

- శాంతిభద్రతల వైఫల్యం మరోసారి బహిర్గతం
- మద్యం మత్తు, చిన్న ఘర్షణ .. బలిగొన్న ప్రాణం
- సకాలంలో స్పందించి ఉంటే ఒక ప్రాణం కాపాడేవారు
- నిందితుల కోసం అన్వేషిస్తున్న పోలీసులు

ఆందోళనలో భద్రాద్రి ప్రజలు

**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణం చర్ల రోడ్డు జాతీయ రహదారిపై ఎన్.వీ.రెస్టారెంట్ వద్ద బుధవారం సాయంత్రం చోటుచేసుకున్న హత్య ఘటన పట్టణ శాంతి భద్రతలపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టడంతో మొదలైన వాగ్వివాదం క్షణాల్లో హింసాత్మకంగా మారడం ఆందోళన కలిగిస్తుంది. మద్యం మత్తులో ఉన్న యువకుల సమూహం పరిస్థితి ని అదుపు తప్పేల చేయడం ... అక్కడికక్కడే ఒక వ్యక్తిపై దాడి చేసి ప్రాణాలు తీసింది.

2వ పేజీలో...

# మూడో విడతలో.. హస్తందే.. హవా

- మూడవ విడత లో 88.84 శాతం పోలింగ్ నమోదు
- అత్యధికంగా కల్లూరు మండలంలో 90.72 శాతం పోలింగ్ నమోదు
- ప్రతిపక్ష పార్టీలో గెలుపు పొందిన సర్పంచులకు కాంగ్రెస్ గాలం
- పంచాయతీ ఎన్నికల్లో బోల్తాబడ్డ బిజెపి

## గట్టి పోటీ ఇచ్చిన ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు

**ఖమ్మం డిసెంబర్ 17, ప్రభాతవార్త :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఖమ్మం జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, హోరాహోరీగా సాగాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ విడతలో అధిక సంఖ్యలో గ్రామపంచాయతీలను కైవసం చేసుకొని తన రాజకీయ ఆధిక్యతను నిరూపించింది. అయితే ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు కూడా అనేక చోట్ల గట్టి పోటీ ఇచ్చి ఎన్నికల ఫలితాలను ఉత్కంఠభరితంగా మార్చారు. మొదటి విడత, రెండవ విడుతలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపవలసిన అభ్యర్థులు అధిక స్థానాలు గెలిచినప్పటికీ ప్రతిపక్ష పార్టీలకు సైతం ఊహకందని రీతిలో గ్రామ పంచాయతీలు కైవాసం చేసుకున్నారు. ప్రధానంగా మేజర్ పంచాయతీలు గెలుపొందడం విశేషం.





2వ పేజీలో...




# పంచాయతీ.. పరిసమాప్తం



2వ పేజీలో...

**కొత్తగూడెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికల పోరు పరిసమాప్తమైంది మూడు విడతల్లో పోలింగ్ ప్రక్రియ బుధవారంతో ముగిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన రెండవ విడత ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిశాయి. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రాంత ప్రజలు ఒక పండుగ వాతావరణం పల్లెల్లో వెదజల్లింది

- మూడు విడతల్లో ముగిసిన పోలింగ్ ...
- మూడో విడత ప్రశాంతం...
- ముందస్తు ప్రణాళికలు, కట్టుదిట్టమైన భద్రత
- ఏడు మండలాల్లో 84.67 శాతం పోలింగ్

## భద్రాద్రిలో దారుణం

### (మొదటి పేజీ తరువాయి..)

ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ... పాల్వంచ పట్టణానికి చెందిన సజ్జ రవివర్మ (38) అనే వ్యక్తి తన బావమరిది వెంకన్న ఆరోగ్యం బాగోలేకపోతే భద్రాచలం పట్టణంలోని రాజుపేట కు వచ్చి చూసి వెళ్దామని వచ్చాడు. ఈ తరుణంలో పెద్ద వయస్సు గల తన బంధువు ద్విచక్ర వాహనానికి మద్యం మత్తులో ఉన్న యువకుల వాహనం చర్ల రోడ్డులోని ఎన్.వి.రెస్టారెంట్ వద్ద ఢీకొట్టడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో అక్కడే ఉన్న రవి వర్మ పెద్దాయనతో వాగ్వివాదం వద్దు అని సర్దు చెప్పే ప్రయత్నం చేయగా యువకులు మూకుమ్మడిగా రవివర్మపై పెను గుద్దులు గుద్దారు. ఇదే తరుణంలో మరో యువకుడు స్క్రూ డ్రైవర్ తో చాతిలో పొడవుగా తీవ్ర రక్తస్రావం అయింది. ఈ ఘర్షణలో సుమారు ముగ్గురికి పైగా గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న రవివర్మను సమీపంలో ఉన్న కొంతమంది వ్యక్తులు స్థానిక భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటన పరిసర ప్రాంతాల్లో వ్యాపించడంతో ప్రజలు మద్యం మత్తులో వీరంగం చేస్తున్న యువకులకు ఘర్షణ వాతావరణాన్ని చూసి భయాందోళనకు గురయ్యారు. కాగా ఈ విషయం తెలుసుకున్న భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సీఐ నాగరాజు ఏరియా ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించారు.గాయపడిన వారి వద్ద ఘర్షణకు గల కారణాలు అడిగి తెలుసు కున్నారు. ఘర్షణకు పాల్పడిన యువకుల కోసం పట్టణ వ్యాప్తంగా అన్వేషిస్తున్నారు. మృతుడు రవివర్మకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రవి వర్మ ఐటిసి పిఎస్పిడి లో జామాయిల్ మొక్కలను సర ఫరా చేస్తుంటాడని కుటుంబ సభ్యులు తెలియజేస్తున్నారు.

**–శాంతిభద్రతల వైఫల్యం మరోసారి బహిర్గతం**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ఆధ్యాత్మిక పట్టణమైన భద్రాచలంలో ఇటీవల కొంతకాలంగా పూర్తిగా శాంతిభద్రతలు గాడి తప్పాయని, సామాన్యుడు నడిరోడ్డు మీద తిరిగే పరిస్థితి లేదని, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం దేశనలుమూలల నుంచి భక్తిభావంతో భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవడానికి వస్తుంటారు. అట్టి పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో శాంతిభద్రతలతో విరజిల్లాల్సిన పట్టణంలో అశాంతి చోటుచేసుకుందని రామభక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో మద్యం, గంజాయి, మత్తులో యువత అనేక దాడులకు తెగబడుతున్నారు. క్షణాలలో మూకుమ్మడి దాడులు నిర్వహిస్తూ అమాయకుల ప్రాణాలు తీసేస్తున్న రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైంది. గతంలో పోలీసు శాఖ ప్రజలకు శాంతిభద్రతలను కల్పించడంలో పెట్రోలింగ్, బ్లూకోర్టు, నిఘా విభాగం, వంటి అనేక మార్గాల ద్వారా రాత్రింబవళ్ళు గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు మేమున్నామనే ధైర్యాన్ని కల్పించేవారు. కానీ ఇటీవల కాలంలో బ్లూకోర్టు పేరుతో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఇసుక దందా, గోవులదందా, గంజాయి రవాణా వంటి అక్రమ వ్యాపారులతో చేతులు కలిపి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారే తప్ప ప్రజల రక్షణ గాలికి వదిలేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బుధవారం జరిగిన సంఘటన పోలీసు వ్యవస్థ అసమర్థతతే కారణమని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. 100కు డయల్ చేయండి ... క్షణాల్లో రక్షణ శాఖ మీ ముందు ఉంటుందని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన విభాగం కూడా విఫలమైందని చెప్పవచ్చు. భద్రాచలంలో జరిగిన ఘర్షణలకు ఆందోళన చెందిన స్థానికులు 100కు డయల్ చేసినా సంఘటన ప్రదేశానికి సుమారు 45 నిమిషాల వరకు ఎవరూ చేరుకోకపోవడంతో ఒక వ్యక్తి ప్రాణాలు నిర్ధాక్షిణ్యంగా పోయాయని, మృతికి కారకులు ఎవరని స్థానికులు ఆవేదన వ్యకనతం చేస్తున్నారు.

**–మద్యం మత్తు, చిన్న ఘర్షణ .. బలిగొన్న ప్రాణం**

భద్రాచలం ఆధ్యాత్మిక పట్టణంలో ఏ గల్లీ చూసినా బెల్ట్‌షాపుల నిలయంగా మారింది. యువత మద్యం, గంజాయి మత్తులో రోడ్లపై అనునిత్యం వీరంగం సృష్టి స్తున్నా అరికట్టడంలో రక్షణ శాఖ పూర్తిగా విఫలమైందనే ఆరోపణలు ఉన్నాయి. వరివర్మపై మూకుమ్మడి దాడి... మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి వారు ఏ స్థితిలో ఉన్నారో అర్థం కాని పరిస్థితుల్లో చిన్న ఘర్షణ పెద్ద దారుణానికి దారి తీసింది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై స్పష్టత అవసరమే అభిప్రాయం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన ఒక వ్యక్తి హత్యకే పరిమితం కాదు ... మద్యం నియంత్రణ, శాంతి భద్రతల పర్యవేక్షణ, పోలీసుల వైఫల్యం హెచ్చరికగా భావించాల్సిన అవసరం ఉందని, శాంతిభద్రతలు కాగితాలకే పరిమితం అయితే సామాన్యుల ప్రాణాలకు భద్రత ఎక్కడని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## మూడో విడతలో హస్తందే హవా

### (మొదటి పేజీ తరువాయి..)

**మంత్రుల నియోజకవర్గాల్లో ప్రతిపక్షాలకు పెరిగిన బలం :**

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న నియోజకవర్గాలలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు విజయ డంక మోగించారు. మేజర్ పంచాయతీలు ప్రతిపక్షాల ఖాతాలోకి రావడంతో అధికార పార్టీ డైలమాలో పడింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో అదే విధంగా పాలేరు నియోజకవర్గంలో బి, సిపిఎం పార్టీలు దూకుడుగా వ్యవహరించి ప్రాధాన్యత కలిగిన పంచాయతీలలో పాగావేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం నియోజకవర్గం లోని ఒకే ఒక మండలం రఘునాథపాలెం లో సైతం ప్రతిపక్షాలు ఊహించని విధంగా మంచి ఫలితాలను సాధించగలిగారు. రాష్ట్రం క్యాబినెట్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఖమ్మం జిల్లా మంత్రుల పనితీరు పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఊహకందని విధంగా షాక్ ఇవ్వటంతో జరిగిన డ్యామేజ్ ని సరిదిద్దుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష పార్టీలో గెలుపొందిన సర్పంచులను, వార్డు సభ్యులను ఎలాగైనా తమ వైపు తిప్పుకునే పనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. కాంగ్రెస్ కండువా కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించే పనిలో ఇప్పటికే నిమగ్నమైనట్లు గ్రామాలలో ప్రచారం సాగుతుంది. గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో అధికారుల్లో ఉన్న పార్టీకి అనుకూలంగా గ్రామాలు కూడా ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని లేకపోతే అభివృద్ధి జరగదని ప్రచారం నిర్వహిస్తూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన గెలుపొందిన అభ్యర్థులకు గాలం వేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

**హోరాహోరీగా సాగిన పోలింగ్**

గ్రామపంచాయతీ ఎన్నికలు కావడంతో రాజకీయ పార్టీలు చెమటోడ్చి పనిచేశాయి. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కోసం గ్రామాల్లో తీవ్ర ప్రచారం జరిగింది. నాయకులు ఇంటింటా తిరుగుతూ మద్దతు కోరగా, వర్గ సమీకరణలు, స్థానిక సమస్యలు , డబ్బు మద్యం, హామీలు ప్రధాన భూమికగా పనిచేశాయి.

**మూడవ విడతలో 2,16,765 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.**

ఏన్కూరు ,కల్లూరు ,పెనుబల్లి, సత్తుపల్లి ,సింగరేణి, తల్లాడ వేంసూర్ ఏడు మండలాల పరిధిలోని 168 గ్రామ పంచాయతీలకు, 1372 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 88.84 శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.ఉదయం 9 గంటల వరకు 27.45 శాతం, 11 గంటలకు 60.84 శాతం, 1 గంట వరకు 86.65 శాతం పోలింగ్ నమోదయింది. ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. వారితో కలిపి మొత్తం ఖమ్మం జిల్లాలో మూడవ విడత 88.84 శాతం పోలింగ్ నమోదయింది.పోలింగ్ సరళి మండలాల వారిగా ఏన్కూర్ మండలంలో 89.50 శాతం, అత్యధికంగా కల్లూరు మండలంలో 90.72 శాతం నమోదయింది. పెనుబల్లి మండలంలో 88.98 శాతం, సత్తుపల్లి మండలంలో 87.36 శాతం, సింగరేణి మండలంలో 87.29 శాతం, తల్లాడ మండలంలో 88.14 శాతం, వేంసూర్ మండలంలో 90.63 శాతం పోలింగ్ నమోదయింది. మొత్తం 2 లక్షల 43 వేల 983 మంది ఓటర్లకు గాను 2 లక్షల 16 వేల 765 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.వ్యూహాత్మకంగా పనిచేసిన నేతలుఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు రావడానికి ప్రధాన కారణం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, క్షేత్రస్థాయిలో నాయకత్వం బలంగా ఉండటం, గ్రామ అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను దృష్టిలో ఉంచుకొని ఓటర్లు కూడా ఆ దిశగా ఓటింగ్ వేసినట్లు తెలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే, తెరచాటున మంత్రుల పాత్ర కనిపిస్తోంది. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్త, గ్రామస్థాయిలో సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రభావం కాంగ్రెస్‌కు కలిసి వచ్చాయి.ప్రత్యేకించి కాంగ్రెస్ అనుకూల అభ్యర్థులు ఎక్కువగా విజయం సాధించారు.ప్రతిపక్షాల గట్టి పోటీ :కొన్నిచోట్ల ఊహించని ఫలితాలు లభించాయి.అధికార పార్టీకి అనుకూల వాతావరణం ఉన్నప్పటికీ, ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు అనేక గ్రామాల్లో కాంగ్రెస్‌కు సవాల్ విసిరారు. కొన్నిచోట్ల స్వతంత్ర అభ్యర్థులు కూడా ప్రభావం చూపారు.ప్రత్యేకంగా బలమైన స్థానిక నాయకత్వం ఉన్న గ్రామాల్లో ప్రతిపక్ష అభ్యర్థులు విజయం సాధించడం విశేషం. దీంతో అధికార పార్టీకి అన్ని చోట్ల సులువైన విజయం దక్కలేదనే విషయం స్పష్టమైంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముచ్చెమటలు పట్టించారు. హోరా హోరీగా తలపడ్డారు. గ్రామస్థాయిలో అభ్యర్థి యొక్క స్వభావాన్ని అభివృద్ధి చేసే లక్షణాలు కలిగిన వ్యక్తులను ఓటర్లు గెలిపించుకున్నారు.సత్తుపల్లిలో...సర్పంచ్ ఎన్నికల్లో సత్తుపల్లి మండలంలో పోటీ తీవ్రంగా ఉంది. గెలుపు నీదా నాదా అన్న రీతిలో అభ్యర్థులు పోటీపడ్డారు. నరాలు తెగే ఉత్కంఠ భరితంగా ఫలితాలు వెల్లడయ్యాయి.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 12 మంది సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించారు.కాంగ్రెస్ రెబల్ గా పోటీ చేసిన 4 పంచాయతీలలో సర్పంచులుగా తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్నారు. 5స్థానాలలో కారు పార్టీ బి ఆర్ ఎస్ అభ్యర్థులు విజయ డంక ముగించారు.తల్లాడ మండలంలో.... తల్లాడ మండలంలో 27పంచాయతీ లకు గాను 3 పంచాయతీ లు ఏకగ్రీవం కాగ 24 పంచాయతీలకు గాను, కాంగ్రెస్ కు16, బీఆర్ఎస్ కు నాలుగు, సిపిఎం కు 1, ఇద్దరు స్వతంత్రలు విజయం సాధించారు.సింగరేణి మండలంలో...సింగరేణి మండలలో కాంగ్రెస్ కు అత్యధిక స్థానాలు లభించాయి. అపార్టీ అభ్యర్థులు తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన చిన్న మడంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సొంతం చేస్తుంది. ఒకటవ వార్డుకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సరికొండ సుజాత కు అన్ని వార్డులు కంటే అత్యధికంగా భారీ ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.మండలంలో 41 గ్రామపంచాయతీలకు గానుకాంగ్రెస్ 33 స్థానాలలో విజయం సాధించారు.బి ఆర్ ఎస్ 2లో విజయం సాధించగాసిపిఐ1లోన్యూ డెమోక్రసీ మరో స్థానంలో అదేవిధంగా ఇండిపెండెంట్ లు 4 స్థానాల్లో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఏన్కూరు మండలంలో....ఏన్కూరు మండలంలో కాంగ్రెస్ దే హవా కొనసాగింది. అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ ఉన్నప్పటికీ అధిక స్థానాలు హస్తం హవా అయింది. 18 గ్రామ పంచాయతీలకు గాను 14 పంచాయతీలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. 3 స్థానాలలో బీఆర్ ఎస్ విజయం సాధించగా 1 స్థానంకూటమి. అభ్యర్థులు గెలుపొందారు.పంచాయతీ ఎన్నికల్లో బోల్తాబడ్డ బిజెపి :మూడు విడుతలగా జరిగిన పంచాయతీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఘోర పరాభవాన్ని చవిచూసింది. ఎక్కడ కూడా తమ ప్రభావాన్ని చూపు లేకపోయింది. కనీసం గ్రామాలలో ఉనికి కూడా కల్పించలేదు. అభ్యర్థులు కూడా పోటీ చేసే పరిస్థితిలో అభ్యర్థులు లేక అపార్టీ బోల్తా పడింది.డబ్బు, మద్యం ప్రభావం:ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం ప్రభావం ఉందన్న ఆరోపణలు వినిపించాయి. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ, కొన్నిచోట్ల ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినట్లు తెలుస్తుంది. పోలీసు, ఎన్నికల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి పలు చోట్ల తనిఖీలు నిర్వహించారు. అయినప్పటికీ గ్రామస్థాయిలో ఈ అంశాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజల తీర్పు స్పష్టంస్థానిక సమస్యలకే ప్రాధాన్యం:ఈ ఎన్నికల్లో ప్రజలు పార్టీ కంటే అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని ప్రధానంగా పరిగణనలోకి తీసుకున్నట్లు ఫలితాలు చెబుతున్నాయి. రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, ఉపాధి వంటి అంశాలపై ప్రజలు స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇది రాష్ట్ర రాజకీయాలకు ముందు సూచనగా భావిస్తున్న రాజకీయ వర్గాలు, రానున్న ఎన్నికలకు గ్రామపంచాయతీ ఫలితాలు దిశానిర్దేశం చేస్తాయని అంటున్నాయి.

## పంచాయతీ.. పరిసమాప్తం...

### (మొదటి పేజీ తరువాయి..)

ఈ ఎన్నికలు. జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికలు, కట్టుదిట్టమైన భద్రత, సమర్థవంతమైన నిర్వహణతో ఎన్నికలను సజావుగా నిర్వహించడం జరిగింది. ఈ రెండవ విడత ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా మొత్తం 1,96,395 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,62,323 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫలితంగా మొత్తం పోలింగ్ శాతం 74.39 శాతంగా నమోదైంది. ఇది ప్రజల్లో ఎన్నికల పట్ల ఉన్న అవగాహన, ఆసక్తిని స్పష్టంగా కనబడుతుంది. పురుష ఓటర్లు 80,037 మంది, కాగామహిళా ఓటర్లు 82,284 మంది, ఇతరులు ఇద్దరు ఉన్నారు. మహిళా ఓటర్లు పురుషుల కంటే స్వల్పంగా ఎక్కువ సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం గమనార్హం. ఇది జిల్లాలో మహిళల రాజకీయ చైతన్యం పెరిగింది అనుకోవచ్చు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారని తెలిపారు. ఉదయం 9.00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 37,231 ఓట్లు పోలవగా ఇది 21.27 శాతం పోలింగ్‌గా నమోదైందని, ఉదయం 11.00 గంటల వరకు 1,09,155 ఓట్లు పోలై 62.35 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు మొత్తం 1,41,176 ఓట్లు పోలై 80.64 శాతం పోలింగ్ నమోదు కాగా, క్లోజ్ ఆఫ్ పోలింగ్ సమయానికి మొత్తం 1,48,230 ఓట్లు పోలై 84.67 శాతం పోలింగ్‌తో ఎన్నికలు ముగిశాయని కలెక్టర్ వివరించారు. మండలాల వారీగా పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లపల్లి మండలంలో 88.09 శాతం, గుండాల మండలంలో 86.25 శాతం, జూలూరుపాడు మండలంలో 88.71 శాతం, లక్ష్మీ ్మదేవిపల్లి మండలంలో 80.86 శాతం, సుజాతానగర్ మండలంలో 89.32 శాతం, టేకులపల్లి మండలంలో 86.47 శాతం, యెల్లందు మండలంలో 80.65 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల భారీ రద్దీగా కనిపించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేయడానికి వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దివ్యాంగుల కోసం ర్యాంపులు, వృద్ధుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం పట్ల జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపారు. కొన్నిచోట్ల యువత తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోవడం ఎన్నికల ఉత్సాహాన్ని మరింత పెంచింది. జిల్లాలోని అల్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీ ్మదేవిపల్లి, సుజాతానగర్, టేకులపల్లి, యెల్లందు మండలాలలో పోలింగ్ నిర్వహించబడింది. జిల్లాలో మొత్తం 1,75,074 మంది ఓటర్లు నమోదు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి 1,48,230 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఓట్లను బహిష్కరించిన గుత్తి కోయ కుటుంబాలు

*ఏన్కూరు,డిసెంబర్ 17, ప్రభాత వార్త :*

మండల పరిధిలోని మేడేపల్లి గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో కొత్త మేడేపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న గిరిజనులు తమ సమస్యలకు పరి ష్కారం లభించే దాకా.. మాకు స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఓటింగ్లో పా ల్గొనమని కొత్త మేడిపల్లి గ్రామస్తులు ఓట్లను బహిష్కరించారు.కొత్త మేడి ప ల్లి గ్రామంలో సుమారు 80 కుటుంబాలు నివసిస్తున్నారు.మా గ్రామంలో అనే క సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు



పట్టించుకోకపోవడంతో ఈరోజు ఎన్ని కలను బహిష్కరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.మాసమస్యలు ఏమిటంటే.. కొత్త మేడేపల్లి నిర్ధారణ బోర్డు..ఇంటి పన్ను క్రమసంఖ్య సౌకర్యం..ఆధార్ ని ర్ధారణ సౌకర్యం..రేషన్ కార్డు సౌకర్యం..జనన మరణ నిర్ధారణ ధ్రువీకరణ సౌ కర్యం..కుల..ఆదాయ నివాస ధ్రువీకరణ పత్రాలు..గ్రామానికి మెటల్ రోడ్డు.. సోలార్ వీధిదీపాలు..మిషన్ భగీరథ త్రాగునీరు సౌకర్యం..అంగన్ వాడి..పా ఠశాల గుర్తింపు..పాఠశాలల భోజన వసతి..భవన నిర్మాణాలు చేపట్టాలని డి మాండ్ చేస్తూ..మా సమస్యలకు స్పష్టమైన హామీ వచ్చే వరకు స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటింగ్లో పాల్గొనబోమని గ్రామస్తులు స్పష్టం చేశారు.ఈ విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు నేతృత్వంలో కొత్తమే డిపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు.గ్రామస్తుల సమస్యల ను సావధానముగా విన్నారు.ఈ సందర్భంగా..మండల రెవెన్యూ ఆర్ ఐ శ్రీని వాసరావు మాట్లాడుతూ.. కొత్త మేడిపల్లి గ్రామం..తల్లాడ రెవిన్యూ పరిధిలోకి వస్తుంద ని ఆయన తెలిపారు. గ్రామస్తుల సమస్యలను ఉన్నతాధికారి దృష్టి కి తీసుకు వెళ్తామని..సమస్యల పరిష్కారానికి అధికారులు కూడా సానుకూ లంగా ఉన్నారని ఆయన తెలిపారు.ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కును స ద్వినియోగం చేసుకోవాలని చెప్పడంతో..గ్రామస్తులు ఓటు హక్కును విని యోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిపిఓ తిరుమలరావు,సెక్రటరీ సురే ష్,పాల్గొన్నారు.

# అనుమానాస్పదతో గృహిణి మృతి

*దుమ్ముగూడెం .ప్రభాతవార్త*

దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామానికి చెందిన ఉన్నం శిరీష (24) అనే గృహిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది దుమ్ముగూడెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భర్త మధుబాబుకి మరో మహిళతో అక్రమ సంబంధం ఉందని భావించిన శిరీష తరచూ భర్తతో గొడవలు పడుతుందని ఈ క్రమంలో శిరీష కు వాంతులు అవుతుండడంతో గుంటూరులో ఉన్న తన తల్లికి ఫోన్ చేసిందని భద్రాచలంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది దీంతో మృతురాలు తల్లి శాంతి దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సీఐ వెంకటప్పయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# అదుపుతప్పి కారు బోల్తా!!! మహిళ మృతి

*వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :*

మండలంలోని నర్సాపూర్ గ్రామ శివారులోని మూలమలుపు వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న ఘటనలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్సై చల్లా రాజు తెలిపిన వివరాలప్రకారం.. భూపాలపల్లి సింగరేణిలో ఉద్యోగం చేస్తున్న అల్వాల దేవేందర్ తన సొంత గ్రామమైన నర్సంపేట మండలం గురిజాలకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చి, తిరిగి వెళ్తున్న క్రమంలో నర్సాపూర్ మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతడి భార్య అపర్ణ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# కార్యకర్తలు కు అండగా వుంటా

## దుర్గ ప్రసాద్

*వైరా రూరల్ డిసెంబర్ 17.*

ప్రబాతవాస్థానిక సంస్థల ఎన్నికల్లో దాచపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా వెంకట్రావ మ్మ భారీ మెజారిటీతో గేలిచారు. ఈ రోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్న దాచపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గూడూరు వెంకట్రావమ్మ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ



దుర్గాప్రసాద్ గూడూరు వెంకట్రావమ్మ అభినందించి శాలువాతో సత్కరించిన శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ. రానున్న రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మీరంతా కృషి చేయాలని రేపు జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి మీరంతా తోడ్పడాలని కాంగ్రెస్ పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని గ్రామ అభివృద్ధిలో మీరంతా భాగస్వాములై గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని తద్వారా కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి పెట్టాలని ఈ సందర్భంగా తెలియజేసినారు... ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్దయెత్తున పాల్గొన్నారు...

# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత దుర్మరణం..

**రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని యడవల్లి రామిరెడ్డికి తీవ్రగాయాలు**

**ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి**

*కూసుమంచి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :*

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి కీలకంగా కృషి చేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి రామిరెడ్డి (55) ఇక లేరు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ఆయన బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. నాయకన్‌గూడెం సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలపాలైన రామిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషాద వార్తతో పాలేరు గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.మంత్రి పొంగులేటి, ఎంపీ దిగ్భ్రాం తి..రామిరెడ్డి మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు వేరువేరు ప్రకటన విడుదల చేస్తూ.. "నేను ఒక మంచి నాయకుడిని మాత్రమే కాదు..నాకు ఎంతో ఆత్మీయుడిని కోల్పోయాను. కాంగ్రెస్ పార్టీకి, వ్యక్తిగతంగా నాకు కూడా ఈ మరణం తీరని విషాదాన్ని మిగిల్చింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ కోసం అహర్నిశలు కృషి..కూసుమంచి మండలంలో రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి ఆయన కృషి చేశారని, అలాగే పలు



గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల విజయానికి తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షి ంచారు.

# వినాయకపురంలో ట్రాక్టర్ బోల్తా తప్పిన ప్రమాదం

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. సేంద్రీయ ఎరువుల లోడుతో వినాయక పురం నుండి అశ్వారావుపేటకు వెళ్తున్న ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని, లారీని తప్పించబోయి డ్రైవర్ ఒక్క సారిగా స్టీరింగ్‌ను తిప్పడంతో ట్రాక్టర్ బోల్తా పడింది. ఆ సమయంలో రోడ్డుపై ఎవరూ లేక పోవడంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లు అయింది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.




# ఆర్టీసీ బస్సు డి ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు

*వైరా రూరల్ డిసెంబర్ 17 (ప్రభాతవార్త )*

వైరా మండల పరిధిలోని పినపాక బ్రిడ్జిపై బుధవారం జరిగిన రోడ్డు



ప్రమాదంలో ఒక దుర్మరణం చెందారు సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది ఈ ప్రమాదంలో తల్లాడ మండలం ముదునూరుకు చెందిన నీలం నాగరాజు అక్కడకక్కడే మృతిచెందగా నరావల శ్రీకాంత్ కు తీవ్ర గాయాలు అయ్యాయి బాధితులను వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు శ్రీకాంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం ప్రమాద ఘటనను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# బండిపాడు లో గ్రామ పంచాయతీ కార్మికుడు అతని తల్లిపై పై దాడి

*కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బండిపాడు గ్రామం లో గ్రామపంచాయతీ కార్మికుడు,అతని తల్లి పై కొందరు వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.అందుకు సం బంధించిన వివరాలు పంచాయతీ కా ర్మికుడు,అతని తల్లి కథనం మేరకు ఇలా ఉన్నాయి.గత రెండు రోజుల క్రితం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన వ్యక్తి గెలుపు కు పరో క్ష కారణం బండిపాడు గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ



కార్మికుడు మేకల మల్లి ఖార్జున్ రావు అని బావించిన పంచాయతీ ఎన్నికల్లో ఓడిన సర్పంచ్ వర్గానికి చెందిన ఆరుగురు వ్యక్తులు ఆ కార్మికుడు,అతని తల్లి యశోద పై నడి రోడ్డులో బుధవారం విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.తమ పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షి ంచాలని కోరుతూ బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.దీనిపై పోలీసులను వివరణ కోరగా దరఖాస్తు వచ్చిన మాట వాస్తవమేనని విచారించి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.నిందితులను కఠినంగా శిక్షి ంచాలి: బండిపాడు గ్రామంలో గ్రామ పంచా యతీ వర్కర్ మేకల మల్లి ఖార్జున్ రావు అతని తల్లి పై నడిరోడ్డు మీద దాడి చేసి న నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం మండల కార్యదర్శి శీల పాక శేషయ్య.వర్ల ఇసాక్.,చందర్,వెంక టేష్ తదితరులు డిమాండ్ చేశారు.లేని యెడల ఉద్యమిస్తామని వారు హెచ్చరిం చారు.



# గ్రామంలో దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుందాం

## - సర్పంచ్ వర్స మంగమ్మ

**బూర్గంపహాడ్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

రాబోయే మూడు సంవత్సరాలలో నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేత దశలవారీగా ఇల్లు మంజూరు చేయించుకొని నిర్మించుకుందామని ఉప్పుసాక నూతన సర్పంచ్ వర్స మంగమ్మ అన్నారు. మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన కొర్స గాంధీ, గుగులోత్ నాగేశ్వరావుల ఇళ్ల నిర్మాణ స్లాబ్ పనులను బుధవారం ఆమె కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు తెచ్చి గ్రామ అభివృద్ధికి బాటలు వేద్దాం అని అన్నారు. ఇప్పటికే 33 ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు మంజూరు చేశారని వాటిలో కొన్ని పూర్తి కావడం మరికొన్ని నిర్మాణ దశలు ఉన్నాయని పేర్కొన్నారు. తన మీద నమ్మకంతో తనను గెలిపించిన గ్రామస్తులకు రుణపడి ఉంటానని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి



చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు మండల స్థాయి నాయకులను, గ్రామ కమిటీని, గ్రామంలోని అన్ని స్థాయిల నాయకులను, వార్డు సభ్యులను, పెద్దలను సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధిలో సంక్షేమ పథకాలు అమలులో గ్రామం మండలంలోని మొదటి స్థానంలో ఉండేలా ప్రయత్నం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కందుల రాంబాబు ,సీనియర్ నాయకులు వర్స లక్ష్మయ్య ,ఎడమ రామారావు, ఉపాధ్యక్షులు కొర్స వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కొర్స వెంకట్, సోడే చంటి, తాటి దానియేలు, పట్టాభి, జారే లక్ష్మయ్య, ముర్రం రాంబాబు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఏ వి ఎస్ పి జిల్లా అధ్యక్షుడిగా సోంది మల్లుదొర

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలానికి చెందిన ఆదివాసి నాయకుడు సోంది మల్లు దొరను ఏ వి ఎస్ పి జిల్లా అధ్యక్షునిగా నియమించారు బుధవారం ములకపాడు గ్రామంలో సోయం రాజు అధ్యక్షతన జరిగిన ఒక సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నూప నాగేశ్వరరావు ఆదేశాలతో సోంది



మల్లు దొరను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసి నియమించారు ఈ సందర్భంగా మల్లు దొర మాట్లాడుతూ ఆదివాసి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఆ సంఘ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కారం సురేష్ బద్రి చందు రాజేష్ మురళి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం నాగమణికి ఆర్థిక సాయం

## - మెసెంజర్ నాగమణిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం డిమాండ్

**బూర్గంపహాడ్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల విద్యావనరుల కేంద్రంలో అటెండర్ గా గత 15 సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తున్న నాగమణికి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా సంఘం తరపున బుధవారం 31,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చందుబట్టు మాట్లాడుతూ గత నెలలో విధి నిర్వహణలో భాగంగా ఆఫీస్ కి వస్తున్న క్రమంలో దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగిందని ఆపరేషన్ కి దాదాపు రెండు లక్షలు ఖర్చు అయిందని తెలిపారు. తమ సంఘం ఆధ్వర్యంలో



చేపట్టిన సమ్మెలో భాగంగా ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే వారికి హెల్త్ కార్డ్ ఉండేదని ఆమెకు ఆర్థిక భారం తగ్గేదని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నాగమణి కి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిద్దు, మహిళా అధ్యక్షురాలు తులసి, నాయకులు మోహన్, రామకృష్ణ, కుమారి, నరేష్ పాల్గొన్నారు.

# రామాలయంకు కూలర్లు వితరణ

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం కొత్తగూడెం, విశాఖపట్నం కు చెందిన జశ్విత, పద్మావతి లో రూ 50 వేల విలువగల రెండు కూలర్లను వితరణ చేశారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీ మ్రతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం


**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహోత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ,





వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.




# నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి బుధవారం పట్టణానికి చెందిన ప్రేమనీల దంపతులు రూ. 1,00,116ల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీ మ్రతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# పెన్షనర్ల ఆశాజ్యోతి ధరమ్ స్వరూప్ నకారా

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :**



వృద్ధాప్యంలో ఏ విధమైన ఆదాయం లేకుండా కష్టాలు పడి పదవి విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ రూపంలో భద్రత కల్పించిన ఆరాధ్యుడు డిఎస్ నకారా అని పెన్షనర్స్ ఉన్నారు. బుధవారం భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో డివిజన్ కమిటీ పింఛన్దారుల సమావేశంలో ఘనంగా నివాళులు అర్పించారు. సంఘం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పింఛన్దారుల కోసం ఎన్నో పోరాటాలు చేసి సుప్రీంకోర్టు ద్వారా విజయం సాధించి పింఛన్దారులకు పెన్షన్ అమలు చేయించిన ఘనత నకారాదేనని అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి,సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ,గౌరవ సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు,సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, సాహద్యక్షులు శివప్రసాద్, జి.మురళీకృష్ణ,కార్యదర్శి ఐవి వి సత్యనారాయణ, నాయకులు సూరిశెట్టి కృష్ణ,బన్సీలాల్,టీ. దాసు కన్నయ్య లాల్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పిస్తూ చిత్రపటానికి పూలు చల్లారు.

# అనుమానాస్పదతో గృహిణి మృతి

**దుమ్ముగూడెం .ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామానికి చెందిన ఉన్నం శిరీష (24) అనే గృహిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది దుమ్ముగూడెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భర్త మధుబాబుకి మరో మహిళతో అక్రమ సంబంధం ఉందని భావించిన శిరీష తరచూ భర్తతో గొడవలు పడుతుందని ఈ క్రమంలో శిరీష కు వాంతులు అవుతుండడంతో గుంటూరులో ఉన్న తన తల్లికి ఫోన్ చేసిందని భద్రాచలంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. దీంతో మృతురాలు తల్లి శాంతి దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో మధుబాబు, అతని తల్లిదండ్రులపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయగా సీఐ వెంకటప్పయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం

**;ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదే**

**;అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ విజయానికి సోపానాలు**

**; పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో బుధవారం 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలిగేడు మండలంలోని తన స్వగ్రామం అయిన శివపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును . ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు విడతలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని, నేడు బుధవారం రోజున జరుగుతున్న 3వ విడత ఎన్నికలలో 91 గ్రామపంచాయతీలకు ఆరు గ్రామాలు ఏకగ్రీవం కాగా, 85 గ్రామాలకు అలాగే 610 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో సైతం కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైందని ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసేందుకు బారులు తీరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఒకటవ రెండవ విడత ఎన్నికలు పూర్తయి అని ప్రస్తుతం మూడో విడత జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలతో దూసుకు పోతుందని



రెండు సంవత్సరాల కాలంలో 10 సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచామని మరో మూడు సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు పరుస్తామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని మరో మూడు సంవత్సరాల కాలంలో గ్రామాలలో అభివద్ధి జరిగేందుకు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివద్ధి పరిచి రానున్న మూడు సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది అందరి బాధ్యత అని ప్రజలంతా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ సందర్శించిన మల్టీజోన్ ఐజి

**-పంచాయతీ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను మల్టీజోన్1 ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి బుధవారం సందర్శించారు. పోలీస్ కమిషనరేట్ చేరుకున్న ఐజిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆర్మడ్ సాయిధ దళ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించి, సిపి కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, సున్నిత/సాధారణ పోలింగ్ ప్రక్రియ, ఫలితాల వివరాలు, కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణ, నేర నియంత్రణ కోసం చేపట్టబుతున్న ముందస్తు చర్యలపై తదితర అంశాలపై సిపితో చర్చించడం జరిగింది. శాంతి భద్రత పరి రక్షణలో ఎటువంటి రాజీప డదదని, నేరాల నివారణకు ఇంటె లిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, అదే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో సమన్వయం, గ్రామాలను సం దర్శించి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ, నిఘా బలోపేతం చేయాలని ఐజి సూచించారు. తర్వాత కమిషనరేట్ పరిధిలో నిర్మాణం దశలో ఉన్న పోలీస్ కమీషనర్ నివాస గహ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై వివరాలు తెలుసుకొన్నారు. పనులు నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.



# సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల మహా ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి సంస్థకు చెందిన 11 డివిజన్ల విశ్రాంతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్దేశించి మహా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజి. నెం. 94/2024) గోదావరిఖని ఇంచార్జ్ మహమ్మద్ రఫీ తెలిపారు. ముఖ్యంగా పెన్షన్‌ను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెంచడం, హెల్త్ కార్డు పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.8 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంపు చేయడం, ఉచిత వైద్యం అందించడం, 50 శాతం కరువు భత్యంతో కూడిన పెన్షన్ అమలు చేయడం, 2016 నుంచి గ్రాట్యుటీ చెల్లింపు, కనీస పెన్షన్‌ను రూ.15,000గా నిర్ణయించాలనే డిమాండ్లపై చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనం ఈ నెల 29న సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనుంది. ఈ సమావేశంలో విశ్రాంతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై విస్తృతంగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తు కార్యాచరణపై కూడా స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. విశ్రాంతి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పెద్దపల్లి డిసిపి

పెద్దపల్లి, ప్రభాతవార్త: నేడు మూడవ విడతలో పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు మండలాల్లో ఎన్నికలు జరిగాయి. మూడో విడతలో ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలలో 91 సర్పంచ్ స్థానాలకు గాను ఆరు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 85 సర్పంచ్ స్థానాలకు నేడు ఎన్నికలు కొనసాగుతున్నాయి. 852 వార్డు స్థానాలకు గాను 216 స్థానాలు



ఏకగ్రీవం కాగా 636 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు పోలింగ్ ంద్రాలను పెద్దపల్లి డిసిపి బి.రావ్ రెడ్డి పరిశీలించారు. పోలీస్ అధికారులను, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిసిపి రావ్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి జోన్ పరిధిలో మూడో విడతలో పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు మండలాలలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలోని 4 మండలాలలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్టు తెలిపారు.

## సర్పంచిని సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని మోట్ల పల్లి సర్పంచిగా ఎన్నికైన తుల మనోహర్ రావు ను ఐటీ మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాదులో ని మంత్రి నివాసంలో కలిశారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మనోహర్ రావును శాలు వాతో సన్మానించి మిఠాయి తినిపించారు సర్పంచ్ మ నోహర్రావు కూడా మంత్రి శ్రీధర్ బాబుకు బొకే అందించి శాలువతో సత్కరించారు గ్రామ అభివృద్ధికి నా వంతు సహ కారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు

## పిసిపిఎన్‌డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పిసిపిఎన్‌డిటి అడ్వైజరి కమిటి సమావేశంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి.వాణిశ్రీ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయని అన్నారు. వీటిలో ప్రతి నెల 8 నుండి10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాం అని అన్నారు. ఈ నెల కూడా తనిఖీ నిర్వహించామని తెలిపారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ప్రకారం పుట్ట బోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పడం నేరమని, లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10,000/ల జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఏరియా వర్క్ షాప్‌లో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో భద్రత తనిఖీ బృందం కన్వీనర్ సిడబ్ల్యూసి జీఎం ఈఅండ్ఎం ఎన్.దామోదర్ రావు, కమిటీ సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ దామో దర్ రావు మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏమాత్రం అశ్రద్ధ వహిం చరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ అధికారులు సూచించిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్‌ను తప్పనిసరిగా పాటిస్తే సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చి దిద్దవచ్చు అన్నారు. సీనియర్ ఉద్యోగుల సూచనలు సలహాలు తీసుకొని రక్షణ సూత్రాలను విధి నిర్వహణలో కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కె.వేలాద్రి, జి.దామోదర్, ఆదినారాయణ, నాగసాయి ప్రదీప్, కె.సుధాకర్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ మధుసూదన్ , డిజీఎం రాముడు, వర్క్‌షాప్ డిజీఎం రామ్ రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్ ఉన్నారు.

## కాంగ్రెస్ కన్నాల గ్రామ ఇన్‌ఛార్జికి సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పాలకుర్తి మండలం కన్నాల గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ బలపరిచిన మల్క రామస్వామి గెలుపునకు కృషి చేసిన, కన్నాల గ్రామ ఇన్‌ఛార్జి గుండేటి రాజేష్‌ను, నాగార్జునను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ సయ్యద్ చాంద్ పాషా, వార్డు మెంబర్లు ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేవి స్రవంతి, మాజీ సర్పంచ్ చంద్రకళ, సీనియర్ నాయకులు ఎండి.ఫయాజ్, బూర్ల నారాయణ, డాక్టర్ శ్వేత తిరుపతి తదితరులున్నారు.

# గిరిజన గురుకులానికి 50 ఏళ్ళు...

**- ఈ నెల 28న కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్వర్ణోత్సవాలు...**

**- పనులు ప్రారంభించిన పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్**

పాల్వంచ టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:





కిన్నెరసాని పరిధిలో ఉన్నా గురుకుల పాఠశాలలో ఈ నెల 28తారీకున జరగబోయే 50ఏళ్ల పండుగ గోల్డెన్ జూబ్లీ వేడుక పనులు ప్రారంభం అయ్యాయి. అందులో భాగంగా పాఠశాల భవనాలకు రంగులు వేయించటాని ,షేక్ ఖాదర్ మాథ్స్ టీచర్. కేటీపీస్ ఉద్యోగులు గా ఉన్నా పూర్వ విద్యార్థులు మంజ్య గుగులోత్, గుగులోత్ కృష్ణ, మహేష్, రాణప్రతాబ్ సుమారు 50,000వేలతో సున్నం వేయుటకు ముందుకు వచ్చారని వారికీ ధన్యవాదములు తెలిపారు,అలాగే గ్రౌండ్ క్లీనింగ్ కోసం పూర్వ విద్యార్థి ప్రస్తుత అశ్వారావుపేట ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూక్య కృష్ణ 20,000వేలతో ఆవరణ శుభ్రం చేయటానికి నిధులు ఇచ్చారని వారికీ ప్రత్యేక ధన్యవాదములు అనీ పూర్వ పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ ఖాదర్, రమేష్ రాథోడ్ తెలిపారు,, త్వరలో జరగబోయే వేడుకకు మమ్మురంగా పనులు సాగుతున్నాయని స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య కృష్ణ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, దారావత్ వెంకన్న. పిఈటీ నాగార్జున, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగ రామవరంలో కాంగ్రెస్ విజయభేరి

**- సర్పంచ్‌గా బానోత్ జానీ**

**- ఉపసర్పంచ్ చావల పురుషోత్తం**

లక్షీ మ్రదేవిపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:





తెలంగరామవరం సర్పంచ్ ఎన్నికల్లో 157 ఓట్ల మెజారిటితో సర్పంచ్ గా బానోత్ జానీ, ఉపసర్పంచ్ చావల పురుషోత్తం కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు బుధవారం మూడవ విడత ఎన్నికల్లో భాగంగా జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో లక్షీ మ్రదేవిపల్లి మండల పరిధిలోని తెలగరామవరం పంచాయితీ లో కాంగ్రెస్ జెండా ఎగిరవేశారు. ఈ కాంగ్రెస్ గెలుపు తో పంచాయితీ లో కార్యకర్తలు, నాయకులు, అభిమానుల్లో రంగులు, టపాసులతో పండుగ వాతావరణం నెలకొంది.

# జూలూరుపాడు మండలంలో సర్పంచ్ విజేతలు వీరే

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 17:** గ్రామపంచాయతీ ఎన్నికల పోరు మండలంలో హోరాహోరుగా సాగింది. రాజకీయ పార్టీల మద్దతుతో కొందరు, స్వతంత్ర అభ్యర్థులుగా మరికొందరు గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు స్థానాలకు పోటీపడ్డారు. పలు పంచాయతీల్లో అధికార కాంగ్రెస్ పార్టీ రెబల్స్ కూడా ఎన్నికల రంగంలో సత్తా చాటేందుకు శ్రమించారు. పల్లెల్లో ఒకరికొకరు పోటీ పడుతూ ఎన్నికల ప్రచారాలు నిర్వహించారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పడరాని పాట్లు పడ్డారు. గెలుపుపై ఎవరికి వారే ధీమాతో రాజకీయ ఎత్తుగడలు సంధించారు. బుధవారం జరిగిన పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపుతో అభ్యర్థులతో పాటు వారి అభిమానుల్లో ఫలితాలపై ఉత్కంఠత నెలకొంది. మండలంలో ఐదు గంటల నుంచి పలు గ్రామ పంచాయతీల ఫలితాలు ఒకదాని వెంట ఒకటి వస్తుండటంతో పల్లెల్లో సంబరాలు మొదలయ్యాయి. పలు రాజకీయ పార్టీల మద్దతుతో పాటు, స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అనంతారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కొర్సా రమేష్, అన్నారుపాడు అభ్యర్థి భూక్య ప్రసాద్, బేతాళపాడు అభ్యర్థి గుగులోతు సునీత, బోజ్యాతండా అభ్యర్థి లావిడియా ద్వాళి, చింతలతండా అభ్యర్థి ధర్మసోత్ పద్మ, గాంధీనగర్ అభ్యర్థి బానోతు మంగులాల్, గుండెపుడి అభ్యర్థి భూక్య అరుణ, గుండ్లరేవు అభ్యర్థి భూక్య చంద్రబాబు, గురవాగుతండా అభ్యర్థి భూక్య లక్షి మ్ర, కాకర్ల అభ్యర్థి బానోతు బుల్లి, కరివారిగూడెం అభ్యర్థి బోడ దుర్గ, కొమ్ముగూడెం అభ్యర్థి భూక్య జ్యోతి, కొత్తూరు అభ్యర్థి ఆకుల నరసింహారావు, మాచినేనిపేట అభ్యర్థి బానోతు కృష్ణ, మాచినేనిపేట తండా అభ్యర్థి లకావత్ రెడ్డి, నల్లబండబోడు అభ్యర్థి గడిగ సింధు, పడమట నరసాపురం అభ్యర్థి సంగం లక్షి మ్రకుమారి, పాపకొల్లు అభ్యర్థి బాదావత్ రాంబాబు, సాయిరాంతండా అభ్యర్థి బానోతు సుమలత, సూరారం అభ్యర్థి చింత జగన్నాథం, వెంగన్నపాలెం అభ్యర్థి ఆంగోతు రామారావు విజయం








# కాంపెల్లి కనకేష్ పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సత్యనారాయణపురం పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు

పాల్వంచ ప్రభాతవార్త, డిసెంబర్ 17:



పాల్వంచ మండలంలో రెండవ విడత డిసెంబర్ 14వ తెదీన జరిగిన పంచాయతీ ఎన్నికలలో పాల్వంచ మండలంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్, వార్డు మెంబర్లు పసల దుర్గ, పసల భాస్కర్, అన్నం మంజుల ఈరోజు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికలలో వారి గెలుపుకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారితో కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ ఈ పంచాయతీ ఎన్నికలలో సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు ముగ్గురు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి బిఆర్ఎస్ పార్టీ ఉనికిని చాటారని, భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలలో ఈ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఎక్కువ శాతం ఓట్లు వచ్చేలా కృషి చేయాలని, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు అందరూ గ్రామ అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చేయాలని, గ్రామంలోని సమస్యలను ఏ పార్టీకి చెందిన వారు తెలియజేసిన వాటి పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్ లు మాట్లాడుతూ తాము గెలవడానికి బిఆర్ఎస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందించిందని, పార్టీ సహాయ సహకారాల వల్లనే తాము సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ పదవులను కైవసం చేసుకున్నామని, తాము ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ తమ గ్రామ పంచాయతీలోని పలు సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరిస్తామని, తమ గెలుపుకు సహకరించిన మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ బాద్యులు వనమా వెంకటేశ్వరరావు గారికి, వనమా రాఘవేంద్రరావు గారికి, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం ప్రభాకర్, వేముల ఐలయ్య, తోటలోహి సాయి, సత్యనారాయణపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# మూడో విడత సర్పంచ్ ఎన్నికలలో హస్తం హవా

**- 9 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్**

**- ప్రశాంతంగా ముగిసిన మూడో విడత ఎన్నికలు**

ఆళ్లపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మూడవ విడతలో హస్తం హవా మారు మోగింది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మెజారిటీ స్థానాలలో గెలుపొందారు. 12 గ్రామపంచాయతీలలో 9 గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది ప్రతిపక్షంలో ఉన్న ఒకటి సిపిఐ రెండు బి ఆర్ ఎస్ సర్పంచ్ స్థానాలను విజయం సాధించారు. ఆళ్లపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ సర్పంచ్ గా వాసం సుస్మిత మర్కోడు గ్రామపంచాయతీలో సుతారి రమాదేవి రాఘవపురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ సర్పంచ్ పాయం రామనరసయ్య రామంజి గూడెం గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ సర్పంచ్ మోకాళ్ళ శేఖర్ బోడాయికుంట గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ సర్పంచ్ ఏడూళ్ల శ్రావణి నడిమిగూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ సర్పంచ్ సంధ్య కుమారి రాయపాడు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ సర్పంచ్ ఊకే చినపాపయ్య అడవిరామారం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ సర్పంచ్ పాయం సూర్యకాంతం అనంతోగు గ్రామపంచాయతీలో కల్తి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ స్థానాలలో ఘన విజయం సాధించారు వెంకటాపురం గ్రామపంచాయతీ సిపిఐ సర్పంచ్ గా వజ్జా ఉమా పాతూరు గ్రామపంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ గా ఈసం రుక్మిణి దొంగతోగు బీఆర్ఎస్ సర్పంచ్ గెలుపొందారు. ఏది ఏమైనాప్పటికీ మండల కేంద్రంలో అధికార పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించడంతో పల్లె గ్రామాలలో వస్తావా హవా మారి మోగింది. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు విజయం సాధించడంతో ప్రజలు ఆనందోత్స వాలతో మునిగారు. ఈ సర్పంచ్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండా స్థానిక ఎస్సై సోమేశ్వర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మండల అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎన్నికల ప్రశాంతంగా ముగిశాయి.
















# తల్లాడ మండలంలో కాంగ్రెస్ సర్పంచ్‌లదే హవా

## - 20 పంచాయితీల్లో కాంగ్రెస్, 5 పంచాయితీల్లో బీఆర్ఎస్..

**తల్లాడ, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

మూడో విడత గ్రామపంచాయితీ ఎన్నికలు బుధవారం జరగ్గా, 24 గ్రామపంచాయితీలకు గాను 20 గ్రామపంచాయితీలు కాంగ్రెస్ సర్పంచ్‌లు కైవసం చేసుకోగా, ఐదఉ పంచాయితీల్లో బీఆర్ఎస్, రెండు పంచాయితీల్లో స్వతంత్రులు, కలకొడిమలో సిపిఎం అభ్యర్థి విజయం సాధించారు. మండల పరిధిలోని పినపాక పంచాయితీలో గుర్రం శ్రీనివాసరావు బీఆర్ఎస్ అభ్యర్థిపై 590 ఓట్ల మెజార్టితో విజయం సాధించారు. మల్లవరం పంచాయితీలో కాంగ్రెస్ అభ్యర్థి కటికి కిరణ్‌కుమార్ బీఆర్ఎస్ అభ్యర్థిపై 17 ఓట్ల మెజార్టితో, రామచంద్రాపురం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి తోట రామారావు 78 ఓట్లతో, మిట్టపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి పోట్రు స్వప్న 150 ఓట్లతో, అంబేద్కర్ నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మర్స కట్ల ఇందిర 150 ఓట్లతో, ముద్దునూరులో కాంగ్రెస్ అభ్యర్థి యరమల రామమోహన్‌రెడ్డి, కేశవాపురంలో స్వతంత్ర అభ్యర్థి వనిగండ్ల మాధవరావు 37 ఓట్ల మెజార్టితో, రామానుజవరంలో స్వతంత్ర అభ్యర్థి కిన్నెర వెంకట కృష్ణవేణి కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు. తెలగారంలో కాంగ్రెస్ అభ్యర్థి భుక్యా కాళోజి 40 ఓట్లతో, మంగాపురంలో కాంగ్రెస్ అభ్యర్థి దుగ్గిదేవర నాగ నరసింహారావు విజయం సాధించగా, అంజనాపురంలో బీఆర్ఎస్ అభ్యర్థి నల్లగొర్ల రాధ విజయం సాధించగా, బాలపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి కోసూరి ధనలక్ష్మి విజయం సాధించారు. మల్సూరు తండా కాంగ్రెస్ అభ్యర్థి బాణోత్ సౌందర్య, కొడవటిమెట్టలో కాంగ్రెస్ అభ్యర్థి మోదుగు తిరుమలరావు విజయం సాధించారు. నూతనకల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి తేళ్ళపుట్ట విజయలక్ష్మి, గోపాలపేటలో కాంగ్రెస్ అభ్యర్థి తాళ్ళ సుధారాణి, అన్నారుగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థిపై బీఆర్ఎస్ అభ్యర్థి గొడ్ల ప్రభాకరరావు 276 ఓట్లతో విజయం సాధించారు. కొత్త వెంకటగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి దీవెల



వెంకటేశ్వరరావు బీఆర్ఎస్ అభ్యర్థిపై 500కు పైగా ఓట్లతో ఘన విజయం సాధించారు. అలాగే గొల్లగూడెంలో బీఆర్ఎస్ అభ్యర్థి కోడూరి ఉమారాణి కాంగ్రెస్ అభ్యర్థిపై 70 ఓట్ల మెజార్టితో విజయం సాధించారు.

# స్వతంత్ర అభ్యర్థి క్లీన్ స్వీప్..

## - సర్పంచ్‌గా గెలుపొందిన బానోత్ తులస్మ

## - బ్రహ్మల్లకుంట గ్రామంలో అంబరాన్నింటిని సంబరాలు

**కొత్తగూడెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**



ఎవరెన్ని ఇబ్బందులు కలిగించినా... ఆమె ప్యానెల్ గెలవకూడదని విశ్వ ప్రయత్నాలు చేసినా కానీ వాటన్నిటిని పటాపంచలు చేస్తూ... గెలుపు బావుట ఎగురవేశారు బానోత్ తులసమ్మ... ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం బ్రాహ్మళ్లకుంట గ్రామపంచాయతీకి బుధవారం మూడవ విడత ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ఫలితాలు రాత్రి 8 గంటల వరకు వెలుపడ్డాయి. అధ్యంతం ఉత్కంఠ భరితంగా ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ ఆశించిన రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా ఆమె బరిలో నిలిచారు. ఆమెతోపాటు వార్డు సభ్యులు సైతం స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్నారు. అయితే తులసమ్మకు డిపాజిట్ కూడా రాదని, కచ్చితంగా ఓటమి చవి చూస్తుందని కొందరు అనుకున్న కానీ... వారి అంచనాలను తలకిందులు చేసేలా ఓటర్లు తమ ఓట్ల ద్వారా సంచలమైన తీర్పు ఇచ్చారు.



చివరి క్షణం వరకు ఆమె ఓడిపోతుందని అనుకున్న వారికి గట్టి షాక్ తగిలినట్లు అయింది. తన సమీప ప్రత్యర్థి పై 350 ఓట్ల మెజార్టీతో భారీ విజయం సాధించారు. ఆమెతోపాటు ఆమె ప్యానల్ లో ఉన్న వార్డు సభ్యులందరూ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. దింతో డప్పు చప్పుళ్ళు నడుమ డాన్సులు వేసుకుంటూ రంగులు చల్లుకుంటూ విజయోత్సవ సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బానోతు తులసమ్మ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయనని మీరు పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కానీ మీ ఆశీర్వాదం నాపై బలంగా ఉందని విశ్వసించానని, మంచితనమే చివరకు గెలుస్తుందని మరోసారి రుజువైందని అన్నారు. గ్రామా పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాలో నెంబర్ వన్ గా నిలబెడతానని హామీ ఇచ్చారు.

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన స్థానిక ఎన్నికలు

## - కాంగ్రెస్-5, ఎన్.డి-2, బిఆర్ఎస్-1, ఇండిపెండెంట్-3

**గుండాల డిసెంబర్ 17 ప్రభాతవార్త :** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా గుండాల మండలంలో 11 గ్రామ పంచాయతీలకు గాను దామరతోగు, మామకన్ను గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. దామరతోగు గ్రామపంచాయతీ సర్పంచ్ గా కల్తీ కృష్ణారావు ( కాంగ్రెస్), మామ కన్ను గ్రామపంచాయతీ సర్పంచ్ గా కల్తి రజిత (స్వతంత్ర) ఏకగ్రీవం అయ్యారు. కాగా బుధవారం జరిగిన 9 గ్రామ పంచాయితీ ఎన్నికలలో గుండాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా కోరం సీతారాములు (న్యూడెమోక్రసీ), శంభుని గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఈసం సుమలత (కాంగ్రెస్), చెట్టుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఢిల్లీ వసంతరావు (కాంగ్రెస్), పడుగోని గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఈ సంజీవరావు (కాంగ్రెస్), సాయనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా కల్తి కృష్ణవేణి (కాంగ్రెస్), కాచనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా జర్పుల కిషన్ (న్యూడెమోక్రసీ), రోళ్లగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బుక్య మంగమ్మ (బిఆర్ఎస్), లింగగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా చింతా వెంకటేశ్వర్లు (స్వతంత్ర), ముత్తాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కల్తీ రాధా (స్వతంత్ర) సమీప అభ్యర్థులపై విజయ దుందుభి మోగించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# మంత్రాలు వాపస్ తీసుకోవాలంటూ మోతె గ్రామంలో దండోరా

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం అర్బన్ మోతె గ్రామంలో మంగళవారం రాత్రి ఓ విచిత్ర ఘటన చోటు చేసుకుంది.బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువతి డిసెంబర్ 12న పురుగుల మందు తాగడంతో ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ 14 వ తేదీన మృతిచెందింది. పోస్టుమార్టం అనంతరం శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.




# చిన్న పిల్లలలో టీబీ వ్యాధిని గుర్తించాలి

## - పిహెచ్‌సిలో అవగాహన కల్పించిన లోడా వరికూటి

**మధిర డిసెంబర్ 17 ప్రభాతవార్త:**



క్షయ వ్యాధిని తొలి దశలో గుర్తించడం ద్వారా కృతజ్ఞతుల నయం చేయడం సాధ్యమవుతుందని జిల్లా అక్షయ వ్యాధి నివారణ అధికారి డా.వరికుటి సుబ్బారావు అన్నారు.బుధవారం మండల పరిధిలోని పీహెచ్ సీ దెందుకురు, మాటూరుపేట, మధిర పి పి యూనిట్ ను ఆకస్మికంగా సందర్శించి క్షయ వ్యాది కీ సంబంధించిన సేవలు గురించి వైద్యులను ను అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా జనరల్ ఓ పి సేవలు సిబ్బంది హాజరు తది తర విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో చిన్న పిల్లల్లో శ్వాస కొశవ్యాదులు గురించి నిమ్ము (టీబీ వ్యాది )గురించి ఊపిరితిత్తులు కు గురి ఆయ్యేక్షయ వ్యాది కాకుండా మిగతా శరీర అవయావాల కు సోకే విధానం స్లామ్ ఎర్యా లో నివసించే ప్రజల్లో ఎక్కువ మంది పిల్లలు టీబీ జబ్బులు గురికాకుండ చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డా.పృథ్వీ రాజ్నాయక్. డా.వీర బాబు డా.రామ్మోహన్నాయక్ హెడ్ నర్సు శైలజ, సిహెచ్ఓ వి వెంకటేశ్వర్లు హెచ్ ఈ ఓ శరత్ టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్ టీబీ నోడల్ పర్సన్ లంకాకొండయ్య సుబ్బలక్ష్మి ్ర వైద్య ఆరోగ్య పారా మెడికల్ సిబ్బంది ఎల్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆళ్ళపాడు పాలిట విద్యాదాత కిలారు కోటేశ్వరావు మృతి

## - 12 సంవత్సరాలు ఆళ్ళపాడులో నివాసం

## - అనేక మందిని విద్యావంతులను చేసిన కిలారు

**బోనకల్, ప్రభాతవార్త :**



పుష్కరకాలం పాటు ఒక కుగ్రామంలో నివాసం ఉండి గ్రామానికి చెందిన సుమారు 50 మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దిని ప్రభుత్వ ఉపాధ్యాయుడు కిలారు కోటేశ్వరావు (85) అనారోగ్యంతో మంగళవారం ఖమ్మంలో మృతి చెందారు. ఈసందర్భంగా ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ప్రధానంగా సుమారు 50 సంవత్సరాల క్రితం ఆళ్ళపాడు అనే కుగ్రామంలో కనీసం ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు లేని రోజులలో కిలారు కోటేశ్వరావును ప్రభుత్వం ఆ గ్రామానికి బదిలీ చేసింది. మారుమూల కుగ్రామంగా ఉన్న ఆళ్ళపాడులో ఆటవిక రాజ్యం నడుస్తున్న రోజులలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎవరు సాహసించి పనిచేయని పరిస్తితి ఉంది. అటువంటి పరిస్తితులలో గ్రామంలో విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని కంకణం కట్టుకొన్న కిలారు గ్రామంలో ఒక ఇంటిని అద్దెకుతీసుకొని తన కుటుంబంతో 12 సంవత్సరాలు నివాసం ఉండి సుమారు 50 మంది విద్యార్థులు ఉన్నత చదువు వరకు వచ్చే వరకు నిరంతరం సూచనలు, సలహాలు చేసేవారు.

# రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి...

**- డ్రోన్‌తో వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమం...**

**- తక్కువ ఖర్చుతో లాభదాయక వరి సాగు**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**





ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ ద్వారా విత్తనాలు మందులు పిచికారి చేయడంతో లాభదాయకమైన వరి సాగు చేయవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామంలో డ్రోన్ సాంకేతికత ద్వారా నేరుగా వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డ్రోన్ ద్వారా వరి విత్తనాల వెదజల్లే ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే తక్కువ ఖర్చుతో లాభదాయకంగా వరి సాగు చేయవచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా వరి విత్తనాలను నేరుగా వెదజల్లడం, అలాగే గడ్డి మందులు, పురుగుమందులను పిచికారీ చేయడం ద్వారా కూలీ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా సమయం ఆదా కావడంతో పాటు పంట స్థాపన సమానంగా జరిగి మంచి దిగుబడులు సాధించవచ్చని ఆయన అన్నారు. రైతులు ఈ విధమైన ఆధునిక పద్ధతులను స్వీకరించి వ్యవసాయంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ మాట్లాడుతూ... డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే విధానంలో సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే తక్కువ విత్తనాలు సరిపోతాయని, దీంతో విత్తన వ్యయం తగ్గుతుందని వివరించారు. ఈ విధానం ద్వారా సాగు ఖర్చులు కూడా గణనీయంగా తగ్గడంతో పాటు రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే ప్రత్యక్ష ప్రదర్శనను వీక్షి ంచి, ఈ ఆధునిక సాంకేతికత ప్రయోజనాలపై అవగాహన పొందారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రోన్ వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం రైతుల్లో ఆధునిక సాంకేతికతపై నమ్మకాన్ని పెంచి, తక్కువ ఖర్చుతో లాభదాయకమైన వరి సాగుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి. శివ, ఏడిఏ తాతారావు, శంకర్, సోంపల్లి గ్రామానికి చెందిన అధికారులు, సిబ్బంది, సుమారు 80 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## అల్లూరికి అండగా నిలిచిన ఫజుల్లా ఖాన్ - షేక్ మదీనా

**- ఘనంగా చారిత్రాత్మక పుస్తకావిష్కరణ కార్యక్రమం**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో చారిత్రాత్మక పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ రచయిత సయ్యద్ నషీర్ అహ్మద్ రచించిన "అల్లూరికి అండగా నిలిచిన ఫజుల్లా ఖాన్ - షేక్ మదీనా" అనే పరిశోధనాత్మక పుస్తకాన్ని బుధవారం పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్ పాల్వంచలోని ఓ హోటల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ... చారిత్రాత్మక అంశాలతో కూడిన ఈ పుస్తకం పరిశోధకులకు, విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇలాంటి పుస్తకాలు సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను పుస్తక రూపంలో తీసుకువచ్చి వారి ధైర్యసాహసాలు, త్యాగాలను నేటితరానికి తెలియజేస్తున్న రచయిత సయ్యద్ నషీర్ అహ్మద్ సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. గతంలో కూడా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో "మహాత్మా గాంధీ ముస్లిం సహచరులు - అనుచరులు", "పండిత్ రామ్‌ప్రసాద్ బిస్మిల్ - అష్ఫాఖుల్లా ఖాన్", "ఆధునిక భారతదేశపు తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్" వంటి చారిత్రాత్మక పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్, జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎండి. మంజూర్, పాల్వంచ కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బండి లక్ష ్మణ్, పాండురంగాపురం పోస్టుమాస్టర్ బండి ఎల్లారావు, మలి దశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బుడగం నాగేశ్వరరావు, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దర్ భాష, మాజీ కౌన్సిలర్ ఎండి. ఆరిఫ్, న్యాయవాది ఎండి ఆసీం, నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, జిల్లేపల్లి స్టాలిన్, ముగుది శ్రీరామ్, భద్రం, ఎండి.యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకోము..

**- సింగరేణికి అన్యాయం చేయాలని చూస్తే సహించబోం**

**- అదాని, మెగా, ఏఎంఆర్‌లను అడుగుపెట్టనివ్వం**

**- విలేకరుల సమావేశంలో వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజకుమార్**

**కొత్తగూడెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**




ప్రభుత్వం చేపడుతున్న బొగ్గు బ్లాక్ వేలంలో సింగరేణి బొగ్గు పరిశ్రమకు అన్యాయం చేయాలని చూస్తే సహించేదిలేదని, సింగరేణి బొగ్గు పరిశ్రమను పరిరక్షి ంచు కుంటామని ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శి సింగరేణి గుర్తింపు సంఘం నేతలు వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజకుమార్ తెలిపారు. బుధవారం కొత్తగూడెం శేషగిరి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్ మాట్లాడుతూ... మణుగూరు, పీకే ఓపెన్ కాస్ట్ డిప్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టుల సంబంధించి సింగరేణి బొగ్గు పరిశ్రమకే అవకాశం ఇవ్వాలని వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజకుమార్,డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల తవ్వకాల పొడిగింపుకు సంబంధించి సింగరేణి పరిశ్రమకు మాత్రమే అవకాశం ఇచ్చి తీరాలని, లేదంటే అడ్డుకుంటామని హెచ్చరించారు. సింగరేణి సంస్థ కాకుండా అదని మెగా కృష్ణారెడ్డి,ఏఎంఆర్ లాంటి ప్రైవేటు కంపెనీలకు బొగ్గు బ్లాక్లను ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల తవ్వకాల పొడిగింపులను అప్పగిస్తే ఆ సంస్థలను అడుగు పెట్టనివ్వమని సీతారామయ్య, రాజకుమార్ తేల్చి చెప్పారు. తెలంగాణ ఉద్యమ తరహాలు సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మణుగూరు పీకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులను సింగరేణికి అప్పగించకపోతే యావత్తు సింగరేణి పరిశ్రమకే నష్టం జరిగే పరిస్థితి తలెత్తుతుందన్నారు. కంపెనీ మనుగడే ప్రశ్నార్థకమే పరిస్థితి ఎదురవుతుందని చెప్పారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంతో పోల్చుకుంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందన్నారు. అలాగే డీఎంఎఫ్, సింగరేణి సిఎస్ఆర్ నిధులు స్థానిక ప్రాంతాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. సింగరేణి బొగ్గు పరిశ్రమను పరిరక్షి ంచుకోవడం కోసం, బొగ్గు బ్లాక్లను సాధించుకోవడం కోసం పరిరక్షణ సమితి పేరిట అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా, కార్మికసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని స్పష్టం చేశారు. బొగ్గు పరిశ్రమను కాపాడుకునేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శిలు మల్లికార్జునరావు, రాంగోపాల్, రమణమూర్తి, ఎఐటియుసి నాయకులు వీరస్వామి, క్రిస్టోఫర్, ఎర్రగని కృష్ణయ్యా, సందబోయన శ్రీనివాస్, హుమాయూన్, రాములు, బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, లక్ష్మీ ్మనారాయణ, నరేష్, తాటిదారులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు మండలంలో ఎన్నికలు ప్రశాంతం

**- 88.71 పోలింగ్ నమోదు**

**- పాపకొల్లు కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 17:**





మండలంలో బుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 21 గ్రామపంచాయతీల్లో 88.71 శాతం పోలింగ్ నమోదయింది. ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు. తెల్లవారుజామున వణికించే చలితో పాటు మంచు విపరీతంగా ఉండటంతో 10 గంటల వరకు పోలింగ్ నెమ్మదిగా సాగింది. గ్రామపంచాయతీ కేంద్రాల్లో పంచాయతీ కార్యాలయాలతో పాటు అంగన్వాడి భవనాల్లో కూడా పోలింగ్ కేంద్రాలను వార్డుల వారీగా ఏర్పాటు చేయడంతో ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. ఏడు గంటల నుంచి 9 గంటల వరకు 13.08 శాతం పోలింగ్ తక్కువగా నమోదయింది. పాపకొల్లు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజు, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ సందర్శించారు. మండలంలో 21 గ్రామపంచాయతీల్లో 12000 మంది పురుషులు, 12461 మంది మహిళలు మొత్తం 24461 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 10639 మంది, మహిళలు 11061 మంది మొత్తం 21700 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం రెండు గంటలకు ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోనే ఓట్ల లెక్కింపు కూడా చేపట్టారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేశారు. వృద్ధులు సైతం పలు కేంద్రాల్లో ఓటు వేశారు. తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో అజయ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్షి ్మ, ఎస్సై బాదావత్ రవి, ప్రత్యేక పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల పర్యవేక్షణ విధులతో పాటు,

## నాగండ్ల లక్ష్మికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ..

ఖమ్మం అర్బన్, డిసెంబర్ 17(ప్రభాతవార్త):

ఖమ్మం 6వ డివిజన్ కార్పొరేటర్ నాగంక్లోటేశ్వరరావు మాతృమూర్తి నాగంలక్ష్మి ్మక్కి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాళ్లు అర్పించారు. ఆమె ఇటీవల అనారోగ్యంతో మరణించారు.బుదవారం వారి దశదిన ఖర్మకు హాజరై వారిచిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తప్రగాఢ సానుభూతి తెలియజేసారు. లక్ష్మి ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు.



## ప్రశాంతంగా ముగిసిన మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

**- సమస్యాత్మక గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:

జిల్లాలో జరుగుతున్న మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పెనుబల్లి మండలం చింతగూడెం, ఏరుగట్ల, లంకపల్లి,కల్లూరు మండలం ఎర్రబోయినపల్లిగ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ఎన్నికల బందోబస్త్ ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు పక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాలలో ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎక్కువ మందిని గుంపులుగా లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే బైండోవర్ చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షి స్తున్నారని తెలిపారు..

## ఉన్న ఊరు తల్లి లాంటిది

**- గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిషన్**

ఖమ్మం అర్బన్, డిసెంబర్ 17(ప్రభాతవార్త):

మనం ఉన్న ఊరు తల్లి లాంటిదనిఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్. అధ్యక్షులు న్యాచురల్ గ్రానైట్ అండ్ మార్బుల్ యజమాని నునావత్ కిషన్ అన్నారు. తనను సకిన సొంత ఊరిని మరువకుండా ఉండడం తన వ్యక్తిత్వానికి నిదర్శనం.స్థానిక ఎన్నికలలో తన మహబూబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలిచిన భూక్యా సత్యమ్మ బాసుని సన్మానాలతో సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..గెలువు ముఖ్యం కాదు



ఉన్న ఊరును మీ ఆధ్వర్యంలో చాలా గొప్పగా పనిచేయాలని కోరారు.అదేవిధంగా అందరిని కలుపుకొని ఉండాలని, ఏ పార్టీ వారైనా అందరూ మనవారే అని భావించాలని సూచించారు. సత్యమ్మ అందరి బాగోగులు తెలిసినవారని ,ఎవరికి కష్టమొచ్చినా నేనున్నానని భరోసా ఉన్న మనిషికి మీ అందరి ఆదరణతో ఈరోజు మంచి మెజార్టీతో గెలిపించినందుకు గ్రామపంచాయతీ ప్రజలందరికీ మంచి చేయాలని కోరారు. ధారా ప్రేమ్ కుమార్ , గుర్రం శ్రీనివాసరావు , షేక్ ఇమామ్, కారం లక్ష ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో బుధవారం ఏన్కూర్ మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం సందర్శించారు. తూటక్క లింగన్నపేట, కోదండరామ పురం, తిమ్మరావుపేట, సూర్యతాండ, గార్లవొడ్డు, అక్కినపురం తండా, రేపల్లె వాడ,భద్రు నాయక్ తండా క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికలు అనంతరంఓట్ల లెక్కింపు సమయంలో ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు.సెక్షన్ 163 తీవిళీళీ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్స వ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో బందోబస్త్ పర్యవేక్షించిన అడిషనల్ డీసీపీ లా అర్డర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:



మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో బుధవారం కల్లూరు, తల్లాడ, వియం బంజారా మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. కల్లూరు మండలంలోని లింగాల, చెన్నూరు, పెద్ద కోరుకొండి, తాళ్లూరు, చిన్నకోరుకొండి తల్లాడలోని పినపాక, వియం బంజారా పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ పోలింగ్ కేంద్రంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికల సందర్బంగా అనంతరం జరిగేఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు.సెక్షన్ 163 తీవిళీళీ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్స వ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.




## వైభవంగా గోదాదేవి పాశుర విన్నపం

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 17 ప్రభాతవార్త:



కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో ధనుర్మాస ఉత్స వాల్లో భాగంగా రెండో రోజు బుధవారం ఆండాళ్ అమ్మవారి పల్లకి సేవ, గోదా అర్చన, తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నపం వైభవంగా నిర్వహించారు.తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో దరూరి గోదాలక్ష్మీ ్మ గారు తిరుప్పావై పాశుర వైభవాన్ని భక్తులకు వివరించారుఆలయ అనువంశిక అర్చకులు శ్రీమాన్ బూరుగడ్డ కందాళై వెంకటకృష్ణమాచార్యులు ప్రత్యక్ష పర్యవేక్షణలో ధనుర్మాస విశేషపూజలను ఆచార్య సాందీప్, ఆచార్య శ్రీరామ్,నిర్వహించారు.తిరుప్పావై మహిళా గోష్టి భక్తులు గోదా అమ్మవారికి మంగళ హారతులు సమర్పించారు. పెరుమాళ్ళ భార్గవి మరియు దాతలు స్వామి వారికి విశేష వస్త్ర అలంకరణ ఆభరణాలు అర్చకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జూలకంటి సతీష్ కుమార్, గన్నారపు శ్రీనివాసరావు, ఈడే శ్రీనివాసరావు, వంగవీటి అశోక్, కనమర్లపూడి అభిషేక్,ఖాదర్ బాబు, రచ్చా శ్రీనివాస్, రంగనాథస్వామి, నాగేంద్ర, గెల్లా రమేష్, వెంకన్న , పలువురు భక్తులు పాల్గొన్నారు.



## కాపాకు శెట్టి ఘన సన్మానం

**ఖమ్మం డిసెంబర్ 17(ప్రభాతవార్త):** ఖమ్మం అర్బన్ మండలం వి వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన కాపా ఆదినారాయణకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి రంగారావు ఘన సన్మానం చేశారు. బుధవారం వారి గ్రామం వెళ్లి తన చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా శెట్టి మాట్లాడుతూ.. కాకలు దీరిన యెధుల మధ్య తిరిగిన ఘనుడిని ఆనాడే పోస్ట గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఉన్నత విద్యావంతుడు కాపా ఆదినారాయణ అని తను రాజకీయ రంగంలో తను నమ్ముకున్న పార్టీని ప్రజలను వదలకుండా పనిచేయడం వలన గెలుపు తనకు వచ్చిందని అన్నారు .. రాజకీయ పదవులు మరియు ప్రజాప్రతినిధి పదవులు తనకు కొత్త కాదని అది అందరికి దక్కదని కాపా ఆదినారాయణ లాంటివారికి ఎప్పుడు దక్కుతాయని నూతన సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఆదినారాయణకు గెలిపించిన ప్రజలకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శెట్టి రంగారావుతో పాటు నాంపల్లి శంకరయ్య, నరసింహారావు, జంగాల శ్రీనివాసరావు,గ్రామ నాయకులు వున్నారు



# ప్రమాదంలో సింగరేణి భవిష్యత్తు

- సింగరేణి పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాలి
- సింగరేణికి పీకేఓసి2 ఎక్స్ టెన్షన్ ప్రాజెక్టు రాకుంటే... మణుగూరు ఏరియా క్లోజ్
- ప్రవేట్ కంపెనీలు వస్తే తరిమి కొడతాం
- సింగరేణి, జెన్కో మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం చిచ్చు
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 17:** సింగరేణి సంస్థ భవిష్యత్తు పెను ప్రమాదంలో పడే అవకాశం ఉందని, అందరం కలిసి సింగరేణి సంస్థను రక్షించుకోవడం కోసం పోరాటం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణి రక్షణ కోసం అన్ని యూనియన్లు పార్టీలతో కలిపి ఒక పరిరక్షణ కమిటీ ఉండాలన్నారు. కొత్త గనులు అనేక ఏళ్లుగా రాలేదని ఉన్న గనులను కాపాడుకోవాల్సిన అవసరం అందరి పైన ఉందన్నారు. దాదావు 12 వేల మంది కార్మికులు ఉన్న విశాఖ స్టీల్ కంపెనీ కోసం అన్ని పార్టీలు ఏకమై పోరాడంతో కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందన్నారు. అదే మాదిరిగా సింగరేణి రక్షణకు పోరాడాలని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా అందరినీ కలుపుకు పోతామని అన్నారు. ప్రస్తుతం కోల్ బ్లాక్ కుల వేలం పాట కోసం సింగరేణి కంపెనీ కాకుండా మరో 7 సంస్థలు టెండర్ వేసేందుకు ఉన్నాయని వాటిని ఈ ప్రాంతానికి రాకుండా అడ్డుకోవాలని అన్నారు. ఈ వేలంలో మణుగూరు ఏరియా పీకే ఓసీ2 ఎక్స్ టెన్షన్ ప్రాజెక్టు కూడ ఉందని అన్నారు. సింగరేణి సంస్థకు మణుగూరు ఏరియా పీకే ఓసి 2 ఎక్స్ టెన్షన్ ప్రాజెక్టు రాకుంటే మణుగూరు ఏరియాకు భవిష్యత్తు లేదన్నారు. ఈ ప్రాజెక్టు వస్తే మణుగూరు ఏరియాకు 20 ఏళ్ల భవిష్యత్తు ఉంటుందని లేకుంటే 2030లో మణుగూరు ఏరియా క్లోజ్ అవుతుందన్నారు. అత్యంత లాభదాయకమైన మైన్ ను వేలంలో పెట్టారని అన్నారు. మణుగూరు ఏరియా పీకే ఓసి2 ఎక్స్ టెన్షన్ ప్రాజెక్టు సింగరేణి సంస్థకు వచ్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవలసిందేనన్నారు. సింగరేణి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కోల్ బెల్ట్ లోని 12 మంది ఎమ్మెల్యేలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అన్ని కార్మిక సంఘాలు కలిసి పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు అందరూ సిద్ధం కావాలని కోరారు. ఇప్పటికే అండర్ గ్రౌండ్ మైన్స్ నష్టాల్లో ఉన్నాయని ఓసిపిలు కూడా సగం నష్టాల్లోనే ఉన్నాయన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందు కోసం కొత్తగూడెంలో అన్ని కార్మిక సంఘాలతో మాట్లాడేందుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం పెట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోల్ బ్లాక్ ల వేలంలో పాల్గొనేందుకు జెన్కోను కూడా టెండర్లకు ప్రోత్సహిస్తుందన్నారు. ఒకవైపు సింగరేణి సంస్థను మరోవైపు జెన్కోను వేలంలో పాల్గొనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రోత్సహించడంతోపాటు రెండు సంస్థల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. గతంలో జెన్కోకు వచ్చిన ప్రాజెక్టును ఏఎంఆర్ కు ఇచ్చిందన్నారు. ఇప్పటికే కోయగూడెం ఓసి3, సత్తుపల్లి ఓసి 3 గనులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాయన్నారు. అప్పట్లో కోల్ బ్లాక్ లను వేలం ద్వారా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అందుకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ఆందోళన నిర్వహించడం జరిగిందన్నారు. అయినప్పటికీ సత్తుపల్లి, కోయగూడెం గనులు ప్రైవేటు వ్యక్తులు వేలంలో దక్కించు కున్నారని అన్నారు. ముఖ్యం గా సింగరేణి అధికారుల సంఘం కూడా సింగరేణి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పోరాటం చేసేందుకు కలిసి రావాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సెక్రెటరీ కె. రాజకుమార్, మణుగూరు ఏరియా సెక్రటరీ వై. రాంగోపాల్, ఆవుల నాగరాజు, అదేర్ల సురేందర్, బి. సురేందర్ రావు, శనిగరపు కుమారస్వామి, జి. గంగాధర్ రావు, కే. సుమన్, సుదీప్, కిషోర్ బాబు, నాగేశ్వరావు, ఇమామ్ లు పాల్గొన్నారు.







# ప్రమాద బాధితునికి లయన్స్ క్లబ్ సహాయం

**అశ్వాపురం, ప్రభాతవార్త, డిసెంబర్ 17:**



గోపాలపురం గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి ఇటీవల వాహన ప్రమాదానికి గురైన సందర్భంగా అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకుడు గాదె కేశవరెడ్డి గారి విజ్ఞప్తి మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బి వి వి సత్యనారాయణ జీఎస్టీ కోఆర్డినేటర్ గుర్రం నాగేశ్వరరావు బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి 25 కేజీల బియ్యం మరియు వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ సందర్భంగా బాధితుని కుటుంబ సభ్యులు క్లబ్ వారికి అభినందనలు తెలియజేశారు.

# నేడు మణుగూరుకు కల్వకుంట్ల కవిత రాక

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 17:** ఈ నెల 18న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మణుగూరుకు రానున్నారు. ఆమె జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18, 19 తేదీల్లో మణుగూరు ఏరియా లో పర్యటించనున్నట్లు, ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు జాగృతి, మణుగూరు ఏరియా హెచ్ఎం ఎస్ యూనియన్ నాయకులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 18న సాయంత్రం మణుగూరుకు రానున్నట్లు రాత్రి ఇక్కడే ఉండి 19న ఉదయం మణుగూరు ఏరియా బొగ్గు గనుల్లో పర్యటించి గేట్ మీటింగ్ లో పాల్గొని ఆ తర్వాత సింగరేణి కార్మికులను కలువనున్నారు. ఈ పర్యటనను జయప్రదం చేయాలని జాగృతి, మణుగూరు ఏరియా హెచ్ ఎం ఎస్ నాయకులు బుధవారం కోరారు.



# జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చవద్దు

- సీపీఎం పార్టీ మండల నాయకుడు దండి రాములు

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 17 :**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పథకాన్ని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలంతా ప్రతిఘటించాలని అశ్వాపురం సిపిఎం మండల కమిటీ కమిటీ సభ్యులు దండి రాములు అన్నారు. ఉపాధి చట్టం ద్వారా గ్రామీణ పేదలకు కల్పించిన హక్కులను రద్దు చేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. నేటి వ్యవసాయ సంక్షోభ పరిస్థితుల్లో కనీసం 200 రోజులు పని దినం కల్పించి రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఎస్బిఐ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవం

- ఇ బయ్యారం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 17:** ఎస్బిఐ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవం కార్యక్రమన్ని నిర్వహించడం జరుగుతుంది అని ఇ బయ్యారం ఎస్బిఐ బ్రాంచ్ బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఇ బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయం గురువారం వద్ద మండల పరిధిలోని ముగ్గురు రైతులను సన్మానించడం జరిగింది. ఇ బయ్యారం గ్రామానికి చెందిన రైతులు గండ్రాతి సమ్మయ్య, మువ్వా చించిరెడ్డి, పల్లా లక్ష్మణ్ బాబులను సన్మానించడం జరిగింది. అనంతరం బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని, అలాంటి రైతులకు వడ్డీ రేటు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు కొత్త రుణాలు అందజేస్తున్నామని తెలియజేశారు. పూర్తి వివరాలకు తమ బ్రాంచ్ లో సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ జీవన్ కుమార్, భవాని ప్రసాద్, విజయ్ బాబు, సిబ్బంది వెంకట్రాయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం నీరు కార్చాలని బిజెపి కుట్ర

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 17:** పేదలకు గ్రామీణ ప్రాంతాల కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య అన్నారు. ఎన్నో పోరాటాలు ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలన్నారు. గాంధీ పేరు తొలగించాలని కుట్రలను కేంద్రం వెంటనే ఉపహరించుకోవాలన్నారు. గాంధీ పేరు తొలగించాలని చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు చేస్తామన్నారు.



# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది

- గోడిశాల రామనాథం

**పినపాక ప్రభాతవార్త, డిసెంబర్ 17:** మండల కేంద్రం పినపాక గ్రామంలో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అన్ని కోల్పోయిన బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక పంచాయతీ సర్పంచ్ అరిగెల అలివేలు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు, వంట పాత్రలు, బియ్యం తదితర సామాగ్రిని వితరణగా అందజేశారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టుముక్కల స్వతంత్ర రెడ్డి, సర్పంచ్ అరిగెల అలివేలు, యాకూబ్ పాషా, కోడి రెక్కల సాయి, ఆత్మకూరు సతీష్, దస్తగిరి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి ఒలింపియాడ్‌లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థి

**- హర్షం వ్యక్తం చేసిన మల్లెంపాటి శ్రీధర్**



**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

హైదరాబాద్ నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజీ లో జాతీయ స్థాయిలో నిర్వహించిన రీజినల్ మాథెమాటిక్స్ ఒలింపియాడ్ అర్హత పరీక్షలో స్థానిక మమత హాస్పిటల్ రోడ్ లోని శ్రీ చైతన్య ఒలింపియాడ్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న సి. ఓ ఐ. పి. ఎల్ విభాగానికి చెందిన టీ. కౌశిక్ రెడ్డి అనే విద్యార్థి అర్హత సాధించి, తదుపరి జాతీయ స్థాయిలో నిర్వహించబోవు ఇండియన్ నేషనల్ మాథెమాటిక్స్ ఒలింపియాడ్ పరీక్షకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. తెలంగాణకే తలమానికంగా మారిన తమ విద్యాసంస్థలనుండి విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐ. యన్. ఎం. ఒ. పరీక్షకు అర్హత సాధించడం గర్వకారణమన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ కేవలం ఒక చదువులోనే కాకుండా జాతీయస్థాయిలో వివిధ రకాల పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా తాము రూపొందిస్తున్న ప్రణాళిక, ఏ ఇతర విద్యాసంస్థలలో లేదన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ టీ ఎల్ యన్ శర్మ, సి. ఓ. ఐ .పీ .ఎల్ ఇంచార్జ హరినాద్ రెడ్డి, డీ.జి.ఎం. చేతన్ మాదుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కే.వీ.ఆర్. ఐపీఎల్ ఇంచార్జ్ ఎం. సత్యనారాయణ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రసైన్యం విజయాల పరంపర...

**- తిరుగులేని శక్తిగా సిపిఐ**

**- పెద్దఎత్తున సర్పంచ్లతో పాటు వార్డులు కైవసం**

**- విజయతీరాలు చేర్చిన కూనంనేని**

**- రాజకీయ చుతర ఫలించిన సాబీర్ పాషా**



**కొత్తగూడెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదనేది మరోసారి రుజువైంది. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయాల వరంపరా కొనసాగింది. దీంతో అగ్రభాగాన గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానాలకు కైవసం చేసుకుంది. బుధవారం జరిగిన మూడో విడతలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో లక్షీ ్మ దేవివల్లి మండలం, సుజాతనగర్ మండలాల్లో ఎన్నికలు జరిగాయి. లక్షీ ్మ దేవివల్లి మండలంలో 12 స్థానాల్లో విజయం సాధించారు. ఇందులో 11 స్థానాల్లో భారీ మెజార్టీ దగ్గించుకోగా అ మండలంలోని అనిశెట్టిపల్లి సర్పంచ్ స్థానం ముందుగానే ఇనానిమన్ అయ్యింది. అదే విధంగా సుజాతనగర్ మండలంలో మొత్తం 3 స్థానాలు కైవసం కాగా, ముందుగానే 2 ఇంక్లైన్ స్థానం ఏకగ్రీవం అయ్యింది. అదేవిధంగా ఆళ్లపల్లి మండలంలో సర్పంచ్ స్థానం కూడా సిపిఐ ఖాతాలో చేరింది. దీంతో మూడో విడత ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థులు 16 మంది స్థానాలను కైవసం చేసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చోటుచేసుకున్న చేసుకున్న అనేక వ్యూహాత్మక పరిణామాలతో సిపిఐ తన అభ్యర్థులను భరిలోకి దింపింది. దీంతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు రాజకీయ చుతురత అభ్యర్థులను విజయ తీరాలకు చేర్చింది. అధ్యాంతం అభ్యర్థుల విజయాన్ని కాంక్షి స్తూ వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ప్రచారాల్లో పాల్గొన్ని ఆయా ప్రాంతాల్లో ప్రత్యర్థులతో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ సిపిఐ బలపరిచిన అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసి విజయ తీరాలు చేర్చారు. మరో ప్రక్క సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ప్రతి ప్రాంతాన్ని చుట్టిముట్టి తనదైన శైలిలో రాజకీయ పరిస్థితులను లెక్కలు కడుతూ పారించిన పాచిక గెలుపు తీరాలకు చేర్చింది. ఓ ప్రక్క కూనంనేని, మరో ప్రక్క సాబీర్ పాషా కొత్తగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా సిపిఐ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకోసం రాష్ట్ర, జిల్లా, ఆయా మండలాల నాయకత్వాలను కలుపుకుని అహర్నిశలు శ్రమించారు. దీంతో కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ తిరుగులేని శక్తిగా మరోసారి అవతరించింది.

# ఐఎంఏ జనరల్ సెక్రెటరీగా డాక్టర్ బిఎస్ రావు ఏకగ్రీవ ఎన్నిక...



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా కొత్తగూడెం కు చెందిన ప్రముఖ ఈఎన్టీ వైద్యులు డాక్టర్ బి ఎస్ రావు ఏకగ్రీవంగా డాక్టర్లందరూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బిఎస్ రావు మాట్లాడుతూ... నాపై సభ్యులంతా ఎంతో నమ్మకంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నుకున్నందుకు బాధ్యతగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడతానని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు నిరుపేద ప్రజలకు ప్రైవేటు వైద్యం కూడా తక్కువ ఖరీదుతో నాణ్యమైన వైద్యం అందించడానికి నిజాయితీగా కృషి చేస్తానని చెప్పారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బీహార్‌లో ఐఎఫ్టియు జాతీయ కౌన్సిల్ సమావేశాలు

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**



భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆల్ ఇండియా జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 20,21లలో బిహార్ రాష్ట్రంలో కేహల్గాం లో జరుగుతున్నాయని ఈ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య పిలుపు నిచ్చారు.ఇఫ్టు జిల్లా అధ్యక్షులు కే.సారంగపాణి అధ్యక్షతన ఇల్లందు ఇఫ్టు కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చిందని 1886 నుండి అమలు జరుగుతున్న 8 గంటల పని దినాన్ని కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కోసం 12 గంటలుగా మార్చటానికి పూనుకోవటం ద్వారా కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తుందని అన్నారు.జాతీయ కౌన్సిల్ సమావేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు,కార్మికుల హక్కుల రక్షణ కోసం చర్చించడం జరుగుతుందని తదుపరి దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమ నిర్మాణానికి రూపకల్పన చేయబడుతుందని ఆయన తెలిపారు.బీహార్ రాష్ట్రంలో రెండు రోజులపాటు జరుగుతున్న సమావేశాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎండి. రాసుద్దీన్, ఎన్.సంజీవ్,తోడేటి నాగేశ్వరరావు,గౌని నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్,కొప్పుల శ్రీనివాస్,ఆదర్ల అంజయ్య,బి. వెంకటమ్మ, డి.మోహన్ రావు, నరసింహారావు, పందిర్లపల్లి వీరన్న, యాసారపు వెంకన్న, మంకెన వెంకటేశ్వర్లు, గడ్డం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# తీగల వంతెన పనులు వెంటనే పూర్తి చేయాలి: ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం డిసెంబర్ 17, ప్రభాతవార్త:** నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలో గల కాల్వ ఒడ్డు మున్నేరు పై నిర్మిస్తున్న తీగల వంతెన పనులు వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల (ఆర్జేసీ)కృష్ణ డిమాండ్ చేశారు.పార్టీ త్రీ టౌన్ నాయకుల సమావేశం బుదవారం స్థానికంగా జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు అయిన వంతెన నిర్మాణం నేటికీ పూర్తి కాకపోవడం శోచనీయం అన్నారు.దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వంతెన పూర్తి కాకపోవడంవల్ల బ్రిడ్జి పై రాకపోకలు సాగక వాహన చోదకులు చుట్టూ తిరిగి కరుణగిరి బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించాల్సి వస్తుందని తెలిపారు.దీంతో కరుణగిరి బ్రిడ్జి పై ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.అధికారుల నిరక్ష ్యం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని మండిపడ్డారు.అదేవిధంగా వరదలు తగ్గినా నేటికీ చెప్టా ను నిర్మించక పోవడం లోనే అధికారుల పనితీరు స్పష్టం అవుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్ రావు,పార్టీ నాయకులు కనకం భద్రయ్య, రుద్రగాని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు



## నూతన సర్పంచ్, వైస్ సర్పంచ్‌లను అభినందించిన ఎమ్మెల్యే

**దమ్మపేట, డిసెంబర్ 17 (ప్రభాతవార్త):**

దమ్మపేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సంచలన విజయం నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పగడాల రమాదేవి, ఉప సర్పంచ్‌గా ఎన్నుకోబడిన ఆంగోతు శ్రీనివాసరావులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్‌లు అభినందించారు. మండలంలోని ఆలపాటి స్వగ్రామం



అల్లిపల్లిలో సర్పంచ్ దంపతులను, ఉప సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆలపాటి మాట్లాడుతూ ముందుగా దమ్మపేట కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. అలానే దమ్మపేట సర్పంచ్ స్థానం కాంగ్రెస్ పార్టీ దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ విజయం కార్యకర్తల్లో మనోబలాన్ని ఉత్సాహాన్ని నింపిందన్నారు. రానున్న ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికల్లో కూడా మండల వ్యాప్తంగా అఖండ విజయం సాధించే దిశగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. అదే విధంగా మండలంలో కాంగ్రెస్ నుండి విజయం సాధించిన సర్పంచ్‌లు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామాభివృద్ధి కోసం నూతన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ నూతన పద్ధతులను ఆచరిస్తూ సమగ్ర గ్రామ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, కెవి తదితరులు పాల్గొన్నారు.

## ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు

**దమ్మపేట, డిసెంబర్ 17 (ప్రభాతవార్త):**

నూతన కార్మిక చట్టాలను ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ పేర్కొన్నారు. బుధవారం



సిఐటియు మండల కమిటీ సమావేశం జ్యోతి అధ్యక్షతన మండలపల్లి సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన శ్రమ శక్తినీతిలో కార్మిక వర్గానికి ఒరిగిందేమి లేదని అన్నారు. కార్మికుల నిజ వేతనాలు దారుణంగా పడిపోతూ విపరీతంగా ధరలు పెరుగుతున్న క్రమంలో ఇప్పుడున్న కార్మిక చట్టాలను అమలు చేయకుండా పారిశ్రామిక వేత్తలకు ఉపయోగ పడే విధంగా నూతన కార్మిక చట్టాలు ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. శ్రమకు తగ్గ ఫలితం అడగవద్దని కఠినమైన నిబంధనలు తీసుకువచ్చిందని, శ్రమ విలువలు లేని శ్రమశక్తి విధానాన్ని, ఈ మోస పూరిత లేబర్ కోడ్స్‌ను కార్మిక వర్గం వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మురహరి రఘు, సంధ్య, నారాయణమ్మ, సత్యవతి, కృష్ణవేణి, ఆమని, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## పాలసేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**దమ్మపేట, డిసెంబర్ 17 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెరిటేజ్ పాల సేకరణ కేంద్రాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రారంభించారు. పాల సేకరణ కేంద్రాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి నిర్వాహకులు కోర్స వీరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## రైతుల సౌకర్యార్థం యూరియా బుకింగ్ కొరకు మొబైల్ యాప్

**సముచితంగా పారదర్శకంగా పంపిణీ**

**సమతుల్య ఎరువుల వినియోగానికి ప్రోత్సాహం**

**పంట ఆధారంగా యూరియా సరఫరా**

**యూరియా పక్కదారి పట్టకుండా చర్యలు**

**క్షేత్రస్థాయిలో రైతు అవగాహన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య**

**కామేపల్లి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త):**

ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య కామేపల్లి మండల క్షేత్ర పర్య టనల్లో భాగంగా పింజరమడుగు గ్రామం లో వరి,పత్తి,మిరప,మొక్కజొన్న,వేరుశనగ పంట పొలాలను బుధవారం పరిశీలిం చారు.ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.యూరియా కోసం రైతు లు ముందుగానే ఫెర్టిలైజర్ ఎరువులు అనే యాప్ ద్వారా పంటకు సంబంధిం చిన యూరియా కట్టలను ఇంటవద్ద నుంచే బుక్ చేసుకునే అవకాశం కోసం నూతనంగా ఒక యాప్ ను రూపొందించ డం జరిగింది అన్నారు.ఈ యాప్ ఈనెల 20 నుంచి అమలులోకి వస్తుందని తెలి పారు.మోతదు ప్రకారం మాత్రమే యూరి యా ఎరువును పంటలకు వాడకం చేసు కోవాలని,అధికంగా యూరియాని వాడ డం వల్ల అనేక రకాల నష్టాలు జరుగుతు న్నాయని రైతులకు సూచించారు.మోతా దు మించి యూరియా వాడడం వల్లెరు విపరీతంగా పెరిగిపోయి,బలహీనం గా మారి పడిపోయే ప్రమాదం ఉందనిపూత ఆలస్యంగా వచ్చి,పంటకాలం పెరి గిపోతుందని తెలిపారు.పంటలో తాలు గింజలు ఏర్పడతాయని దాని వల్లన ది గుబడి నాణ్యత తగ్గుతుందని వివరిం చారు.అధిక నత్రజని కారణంగా పైరు ము దురు ఆకుపచ్చ రంగుకు మారి,చీడపీడ లు,తెగుళ్ళకు ఎక్కువగా గురవుతుందనిదీంతో పురుగు మందుల వాడకం, పెట్టు బడి ఖర్చులు పెరుగుతాయని తెలిపారు.భూమి సారం కూడా దెబ్బతింటుందని, నేల చౌడుగా మారుతుందని,యూరియా తేలికగా నీటిలో కరిగి,గాలిలో కలిసిపోవ డం వలన గాలి,నీరు కలుషితమవుతా యని తెలిపారు.మొక్కలు యూరియాలో కేవలం 30 నుంచి 35 శాతం మాత్రమే వినియోగించుకుంటాయని,మిగతాదంతా వృథాగా పోతుందని తెలిపారు.దా నివల్ల రైతులకు వృథా ఖర్చులు పెరుగు తాయని,పెట్టుబడులు పెరిగి, ఆశించిన దిగుబడి రాకపోవడంతో లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని అన్నారు.యూరియా అతిగా వాడటం వల్ల పండిం చిన ఆహార ధాన్యాల ద్వారా క్యాన్సర్ వం టి ఆరోగ్య సమస్యలు కూడా వచ్చే ప్రమా దం ఉందని అవగాహన కల్పించారు. ఆడ,మగ మొక్కజొన్న సాగు చేయటం తప్పనిసరిగా విత్తన కంపెనీల ఆర్గనైజర్ల వద్ద నుంచి అగ్రిమెంట్లు తీసుకొని మాత్ర మే సాగు చేపట్టాలని సూచించారు.వేరు శనగ పంటలో జిప్సం వాడడం వల్ల పం టకు జిప్సం వాడటం వల్ల కాల్షియం,స ల్ఫర్ అందుతాయని,అది కాయలు సరి గ్గా ఏర్పడటానికి,విత్తన నాణ్యత పెరగడా నికి,నేల నిర్మాణం మెరుగుపడటానికి,నీ టి పారుదల బాగుండటానికి,లవణీ యత తగ్గడానికి సహాయపడుతుందని తెలిపారు.తద్వారా అధిక దిగుబడి వ స్తుందని దానిని సాధారణంగా పువ్వులు పూయడానికి ముందే వేయాలి,కాయలు ఏర్పడిన తర్వాత వేయకూడదని అన్నారు. మిర్చి పంటలో రైతులు క్రమం తప్పకుం డా జిగురు పూసిన నీలం రంగు, పసుపు రంగులను అట్టాల్ ను ఎకరానికి 20 నుం చి 30 పెట్టుకోవడం వల్ల లద్దె పురుగు, తె ల్ల దోమను నివారించుకోవచ్చునని సూ చించారు.తొలి దశలో 15000 పీపీఎం. పిపిఎం వేపనూనెను 5 ఎంఎల్ ఒక లీట ర్ నీటికి కలుపుకొని పిచికారి చేసినట్ల యితే పురుగుకు సంబంధించిన గుడ్లు నశించిపోతాయని,జొన్న,మొక్కజొన్న, బంతి పంటలను వేసుకోవాలని సూచిం చారు.చీడ పీడల ఉధృతిని బట్టి సస్యర క్షణ పురుగు మందులు పిచికారీ చేసుకో వాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి,వ్యవసాయ విస్తరణ అధి కారి బి.జగదీశ్వర్,రైతులు భూక్య రాము లు,భూక్యా భాస్కర్,నూతలపాటి సత్య నారాయణ, భాషా,నల్లమోతు వెంకట నరసయ్య, భూక్యా కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యేను కలిసిన ఊట్లపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 17 (ప్రభాతవార్త):**

మండలంలోని ఊట్లపల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎంపిక కాబడిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను బుదవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సర్పంచ్



లక్ష్మీ కుమారి, ఉప సర్పంచ్ సాధు జోషి, వార్డు సభ్యులు గండుగులపల్లి వెళ్ళి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలుసుకోగా వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పనులపై ఎమ్మెల్యేతో వారు చర్చించారు. ప్రజల ఆశలు, నమ్మకాలకు అనుగుణంగా పనిచేయాలని, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సమిష్టిగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. సర్పంచ్ కుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకా రంతో ఊట్లపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, కొవ్వాసి దుర్గారావు, సత్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ హవా

### 22 పంచాయితీలు కైవసం చేసుకున్న కాంగ్రెస్

**పెనుబల్లి, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)**

పెనుబల్లి మండలంలో 30 పంచాయితీలకు ఎన్నికలు జరగగా, అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ 22 పంచాయితీల గెలుపొందింది. అలాగే బీఆర్ఎస్ పార్టీ 8 పంచాయితీలలో గెలుపొంది, ఉనికిని చాటుకుంది. మండలంలో మొత్తం 33 పంచాయితీలుండగా గౌరారం పంచాయితీ హైకోర్టు స్టే వల్ల ఎన్నిక జరగలేదు. మరో 2 పంచాయితీలు ఏకగ్రీవమైనాయి. మిగిలిన 30 పంచాయితీలకు బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ 22 పంచాయితీల కైవసం చేసుకుంది. పెనుబల్లిలో మేజర్ పంచాయితీ అయిన పెనుబల్లి గ్రామపంచాయితీని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ పాపా గెలుపొందింది. అలాగే మండల కేంద్రంలోని వియం. బంజర్ పంచాయితీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. పంచాయితీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్యా ప్రసాద్ గెలుపొందారు. మండలంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన లంకపల్లి పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మాచినేని రాజా చంద్రశేఖర్ గెలుపొందారు. ఈ పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు పోటీలో ఉండగా, సున్నా రామకృష్ణ వర్గానికి చెందిన ఆయన సమీప బంధువు మాచినేని రాజా చంద్రశేఖర్ గెలుపొందారు. అలాగే టేకు లపల్లి గ్రామపంచాయితీ నుండి మండల కాంగ్రెస్ నాయకులు కీసరి శ్రీనివాసరెడ్డి సతీమణి గెలుపొందారు. కొత్త లంకపల్లి నుండి కాంగ్రెస్ అభ్యర్థి వడ్డిగ వెంకటేశ్వరరావు, మండాలపాడు నుండి గాయం రమేష్ (కాంగ్రెస్), బయ్యన్నగూడెం నుండి బొంతు సత్యవతి (కాంగ్రెస్), ముత్తగూడెం నుండి గూడూరు భవాని (బీఆర్ఎస్), కొత్త కారాయి గూడెం నుండి కాసాని తిరుపతమ్మ (బీఆర్ఎస్), కొండ్రుపాడు నుండి గరిమెళ్ళ వెంకటేశ్వరరావు (కాంగ్రెస్), పాత కుప్పెనకుంట్ల నుండి కొప్పుల రమాదేవి (బీఆర్ఎస్), ఎడ్లబంజర్ నుండి రాజిన్ని రాంబాబు (కాంగ్రెస్), పాత కారాయిగూడెం నుండి వంకాయలపాటి వెంకటేశ్వరరావు (కాంగ్రెస్), కుప్పెనకుంట్ల నారుమళ్ళ వెంకటేశ్వరరావు (కాంగ్రెస్), లింగగూడెం నుండి పద్దం కృష్ణకుమారి (కాంగ్రెస్), ఏరుగట్ల నుండి వగ్గేల శిరీష (బీఆర్ఎస్), రామచంద్రాపురం నుండి ఎస్.కె. రిజ్వానా (కాంగ్రెస్), అడవిమల్లెల నుండి మండదపు లీలావతి (బీఆర్ఎస్) గెలుపొందారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల ఆయా గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు.

# ప్రశాంత వాతావరణంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు.

**ఏన్కూరు మండలంలో ముగిసిన పోలింగ్ ప్రక్రియ..**

**89.50శాతం పోలింగ్ నమోదు.**

**ఎన్నికల నిర్వహణలో అధికారుల జాగ్రత్తలు..**

**పోలింగ్ కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రత..**

**అడిషనల్ డీసీపీ రామానుజం.**

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్.పి శ్రీనివాస్ రెడ్డి.**

*ఏన్కూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :*

మూడోవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావర ణంలో సజావుగా నిర్వహించినట్లు ఖమ్మం అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డితెలిపారు.మండలంలో మూడోవ విడత ఎన్నికల పోలింగ్ బుధవారం ప్రశాం తంగా విజయవంతంగా సాగింది.మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఎ లాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా ప్రశాంతంగా జరిగాయి.మండల ములో 25 గ్రామపంచాయతీలో ఉండగా...వాటిలో ఏనుకూరు.జన్నారం..నా చారం..ఆరికాయలపాడు ఈ నాలుగు గ్రామపంచాయతీలలో హైకోర్టు స్టే కా రణంగా ఎలక్షన్ ఆగిపోయింది.మిగిలిన 21గ్రామపంచాయతీలలో..హిమా మ్ నగర్..గంగులనాచారం..జన్నారం ఎస్టీ కాలనీ..మూడు గ్రామపంచాయ తీలు ఏకగ్రీవం అయినాయి.మిగిలిన 18 గ్రామపంచాయతీలు..124 వార్డు వార్డులకు గాను ఉదయం 7: 00 గంటల నుండి..ప్రారంభమై మధ్యాహ్నం1: 00 ఒంటిగంట వరకు పోలింగ్ జరిగింది.పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన బందోబస్తును అడిషనల్ డీసీపీ రామానుజం పరిశీలించారు.మండలంలో మొత్తం 21,447 ఓటర్లు ఉండగా..అందులో పురుషులు 10305 మంది..మ హిళలు11142మంది ఉన్నారు.అందులో 18 గ్రామపంచాయతీలలో 18,7 50 మంది ఓటర్లు ఉండగా.. పురుషులు..8122 మంది..మహిళలు 8662 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలంలో 89.50 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.మండలంలోని తూత క్కలింగన్నపేట.. భగవాన్ నాయక్ తండా..అక్కినపురం తండా గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఖమ్మం అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాస్ రె డ్డి సందర్శించారు.పోలింగ్ నిర్వహణను..ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఆయా కేంద్రాల్లో అప్పటివరకు నమోదైన పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు.ఓటర్ల జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకొని ఓటింగ్ ప్రక్రియ నిర్వహించాలని ప్రీసైడింగ్ అధికారులకు ఆయన సూచించారు.పోలింగ్ స్టేషన్ ఆవరణములో పోటీలో ఉన్న సర్పంచ్..వార్డు స భ్యుల అభ్య ర్థుల జాబితాను పరిశీలించారు.గ్రామపంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య..పోలింగ్ శాతం అడిగి తెలుసు కు న్నారు.ఆయా పోలింగ్ కేం ద్రాలలో..ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మేట్లో నమోదు చేయాల ని..రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు.క్యూలైన్లు పోలింగ్ కేంద్రాల్లోనికి కా కుండా..కేంద్రం బయట ఉండేలా చూసుకోవాలి అన్నారు.ఓటర్ స్లిప్ ల పం పిణీ గురించి బి ఎల్ ఓ లను అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ మెటీరియల్ లను జాగ్రత్త పరచాలని ఆదేశించారు.పోలింగ్ ప్రక్రియను ఎప్పటి కప్పుడు మండల స్పెషల్ ఆఫీసర్ రాంకోటి..ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ..ఎస్ఐ సంధ్య తహసిల్దార్ శేష గిరిరావు,ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ పర్య వేక్షి ంచారు.స మస్యాత్మక గ్రామాలలో కూడా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది.గ్రామా లలో ఉదయం నుంచి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు పో లింగ్ కేంద్రాలకు తరలివచ్చారు.వృద్ధులు..వికలాంగులకు ఓటు హక్కును వి నియోగించుకునేందుకు అధికారులు ప్రత్యేక వీల్ చైర్ లును ఏర్పాటు చేశా రు.సర్పంచ్..వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో ఎక్కడికక్కడే పోలీసులు భారీ బందోబస్తు చేసి..భద్రత చర్యలను కట్టు దిట్టం చేశారు.సున్నిత..అత్యం త సున్నిత కేంద్రాలలో అదనపు ఫోర్సు ను మోహరించడం..మొబైల్ టీము లు పర్యటించడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో లేదు.గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా విజయవంతంగా ముగియడంతో ప్ర జలు..పోలీసులు..అభ్యర్థులు..రాజకీయ పక్షాల నాయకులు..ఓటర్లు ఊపిరి పీల్చుకున్నారు.ఏన్కూరు మండలంలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ దుందుభికాంగ్రెస్..14 బిఆర్ఎస్..3.కూటమి..1.ఏన్కూరు మండలంలో సర్పంచ్ విజేతలు వీరే..1.బద్రుతండా..బానోతులక్షి ్మ (కాంగ్రెస్ )..2.భగవాన్ నాయక్ తండా..దారావ త్ మణి.(కాంగ్రెస్ )..3.బురదరాఘవపురం..సాగబోయిన రాణి.(కాంగ్రెస్ )..4.గార్ల ఒడ్డు..భూక్య నర్సి.( కాంగ్రెస్)..5.కేసుపల్లి..బానోతు వెంకటేశ్వర్లు(బీ ఆర్ఎస్)..6.కోదండరాంపురం తండా..బానోతు సైదమ్మ.(కాంగ్రెస్ )..7.మేడే పల్లి..బండ్ల స్వాతి.(కాంగ్రెస్)..8.మూల పోచారం..ధర్మ సోతు లలిత (కాంగ్రె స్)..9.పెద్దిని కృష్ణయ్య బంజర..ధారావతు ప్రమీల.(కాంగ్రెస్)..10.రాయమా దారం..ధరావత్ సోనీ( కాంగ్రెస్)..11.రాజలింగాల..ధనసరి నవీన్.(కాంగ్రెస్) 12.రేపల్లెవాడ..అజ్మీర సురేష్ (కాంగ్రెస్ )..13. శ్రీరామగిరి జారా సాంబయ్య .(బిఆర్ఎస్)..14.సూర్య తండా..ధరావత్ రామకోటి.(కాంగ్రెస్ ).15.తిమ్మా రావుపేట..గు గ్గలోతు సుమలత.(బీఆర్ఎస్)..16.తూతక్కలింగన్నపేట..గు గ్గలోతు ప్రవీణ్.17.ఎర్రబోడు తండా..తేజ వత్తు లలిత.(కాంగ్రెస్)18.నూక లం పాడు..ఇంజం శేషగిరిరావు (కాంగ్రెస్).








## సింగరేణి మండలంలో కాంగ్రెస్ ప్రభంజనం

**అనేక పంచాయతీలలో గెలుపు**

**రెండు పంచాయితీలకే పరిమితమైన బి ఆర్ఎస్**

**పేరుపల్లి పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి 504 మెజారిటీ**

*కారేపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త*

సింగరేణి మండలంలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ సంఖ్యలో గెలుపొందారు మండలంలో 41 గ్రామపంచాయతీయులకు ఆరు గ్రామపంచాయతీ సర్పంచ్లు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 35 గ్రామపంచాయతీలకు బుధవారం ఎన్నికలు జరిగాయి. పేరుపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా బానోత్ పద్మావతి 504 మెజారిటీతో విజయం సాధించారు. వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం తొడిదల గూడెం గ్రామ సర్పంచ్గా ఇండిపెండెంట్ అభ్యర్థి బానోత్ ప్రియాంక కుమార్ 238 ఓట్ల తేడాతో గెలుపొందారు మేజర్ గ్రామపంచాయతీ అయిన మాదారం ఎన్నికల్లో హోరాహోరీగా జరిగిన పోరులో మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ సతీమణి అజ్మీర ఉమారాణి 19 ఓట్ల తేడాతో గెలుపొందారు. విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా కాంగ్రెస్కు చెందిన ఇస్లావత్ రాజు 30 ఓట్ల తేడాతో గెలుపు.గుట్ట కింద గుంపు గ్రామ పంచాయతీ కాంగ్రెస్కు చెందిన ఉండం రాఘవులు 7 ఓట్ల తేడాతో గెలుపొందగా మంగళ్ తండా గ్రామపంచాయతీ కి చెందిన కాంగ్రెస్ ధరావత్ వెంకటేశ్వర్లు 195 ఓట్లు తేడాతో గెలుపొందారుఅప్పాయి గూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా దండు ప్రవీణ్( స్వతంత్ర అభ్యర్థి) గెలుపుపోలంపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి ధారావత్ హేమలత బాలాజీ 36 ఓట్ల తేడాతో గెలుపొందారుపాత కమలాపురం గ్రామ సర్పంచ్గా కాంగ్రెస్కు చెందిన తేజావత్ బాబురావు 26 ఓట్ల తేడాతో గెలుపొందారుచీమలపాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్కు గెలిచారు చెందిన మాలోత్ లలిత పై ఓట్ల తేడాతో 148 ఓట్ల తేడాతో మాజీ ఎంపీపీ మాలోతు శకుంతలను ఓడించారుపాటిమీద గుంపు కాంగ్రెస్ పార్టీకి చెందిన గుగులోతు సుజాత గెలుపొందారురేకులగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి ఈసం వీరస్వామి 50 ఓట్ల తేడాతోగెలుపొందారు,



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన నూతన సర్పంచులు

**శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగిలేటి**

*వైరా రూరల్ డిసెంబర్ 17 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం ఖమ్మంలో క్యాంపు కార్యాలయం నందు వైరా మండలంలో నూతనంగా ఎంపికైన సర్పంచులు తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్ తో కలిసి మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు .ఈ కార్యక్రమంలో తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు ,విపాలమడక సర్పంచ్ మేడ హేమ చక్రపాణి సంపత్ ,కోస్టాల సర్పంచ్ మంచాల విజయలక్షి ్మ, స్టేజి పినపాక సర్పంచ్ తన్నీరు కృష్ణారావు, ముసలమడుగు సర్పంచ్ తరడకమాల నాగార్జున్, కొండకుడిమ సర్పంచ్ జెర్రిపోతుల వినోద్ కుమార్ ,ఖానాపురం సర్పంచ్ భూక్య బాలాజీ ,వల్లపురం సర్పంచ్ మన్నెం హనుమంతరావు, పాలడుగు సర్పంచ్ గద్దల నరసింహారావు , లింగన్నపాలెం సర్పంచ్ చెంగాల పరశురాం మంత్రి పొంగలిడి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, ధర్నా రాజశేఖర్ ,మిట్టపల్లి నాగి, నర్వినేని అశోక్, కొరివి నరసింహారావు, చింతనిప్పు శ్రీను, జవ్వాజి నాగరాజు, పొట్టపల్లి శ్రీను ,వేల్పుల రామారావు ,శీలం శ్రీనివాసరెడ్డి, ఈలప్రోలు వెంకటప్పయ్య ,షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు



# సత్తుపల్లిలో పోలింగ్ ప్రశాంతం.....

## 87.36 పోలింగ్...

## కేంద్రాలని తనిఖీ చేసిన డిసిపి, ఏసిపి...

సత్తుపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త

మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలు పోలింగ్ బుధవారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. మండలంలో 21 గ్రామపంచాయతీలకు గాను మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా, 18 గ్రామ పంచాయతీలకు బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన పోలింగ్లో మండలంలో 28,371




మంది ఓటర్లు తమ ఓటుహక్కువినియోగించుకోగా, ఇందులో మహిళలు 14,689 మంది, పురుషులు 13,681 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. చలి ప్రభావం అధికంగా ఉండటంతో ఓటర్లు సైతం ఉదయం 10:00 దగ్గరనుంచి ఓటింగ్ సరళి పెరుగుతూ వచ్చింది. మండలంలో జనరల్ పంచాయతీలైన తుంబూరు, బెతుపల్లి, బీసీ పంచాయతీలైన గంగారం, కాకర్లపల్లి, పోలింగ్ కేంద్రాల వద్ద నువ్వా నేనా అన్నట్టు పోటాపోటీగా పోలింగ్ జరగటంతో పోలీసులు సైతం ఈ ప్రదేశాల





వద్ద మోహరించారు. మిగతా పంచాయతీల్లో ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## కేంద్రాల పరిశీలించిన డిసిపి, ఏసిపి...

మండలంలో మూడో విడత జరుగుతున్న సర్పంచ్ ఎన్ని కలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్, పర్యవేక్షణలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తన సిబ్బందితోముమ్మరంగాపెట్రోలింగ్ నిర్వహించారు. మండలంలో పోలింగ్ జరుగుతున్న తీరును పోలింగ్ కేంద్రాలను ఖమ్మం అడిషనల్ డీసీపీ విజయబాబు, కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ లు గంగారం, తుంబూరు, బేతుపల్లి ,కాకర్లపల్లి, తదితర ప్రాంతాల్లో పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. వారు వెంట సిఐ తుమ్మలపల్లి శ్రీహరి, ఎస్ఐ వీరప్రసాద్ సిబ్బంది ఉన్నారు.






# జేవిఆర్ సిహెచ్‌పినీ తనిఖీ చేసిన భద్రతా సిబ్బంది....

సత్తుపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త




సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని బుధవారం జేవిఆర్ సిహెచ్ పి లో భద్రతా తనిఖీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా తనిఖీ బృందానికి జెవిఆర్ సిహెచ్ పి అధికారులు ఉద్యోగులు , యూనియన్ ప్రతినిధులు , డి ఎల్ ఆర్ కార్మికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జేవిఆర్ సిహెచ్ పి హెచ్ఓడి డిజిఎం సోమశేఖర రావు మాట్లాడుతూ జేవిఆర్ సి హెచ్ పీ భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ప్లాంట్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు జీరో యాక్సిడెంట్ రికార్డు ను నమోదు చేసిందని తెలిపారు. ఈ జీరో ఆక్సిడెంట్ నమోదులో ఉద్యోగులు, అధికారులు కీలకపాత్ర పోషించారని వారిని అభినందించారు .ఉత్పత్తి ఉత్పాదకత భద్రతా లక్ష్యాల గురించి తనిఖీ బృందానికి వివరించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ పాల్గొని జెవిఆర్ సిహెచ్ పి సింగరేణి మొత్తంలోనే యాక్సిడెంట్ ఫ్రీ మైన్ గా ఉన్నందుకు అందరికీ శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో కూడా భద్రతా ప్రమాణాలు ఇదే రీతిలో పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఆర్ డెమో ను నిర్వహించారు ట్రేడ్ టెస్ట్ లో గెలిచిన విన్నర్స్ కి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం తనిఖీ బృందం ప్లాంట్ మొత్తం తనిఖీ నిర్వహించి నిర్వహించారు. అనంతరం తనిఖీ బృందం జేవిఆర్ సి హెచ్ పి ఆఫీసులోని అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తనిఖీ బృందం కన్వీనర్ జీ కృష్ణ మూర్తి గారు మరియు ఇతర సభ్యులు , ఎఐటియుసి యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్ సుధాకర్, పిట్ సెక్రటరీ డి ప్రసాద్,ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ , పిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు మరియు ఇతర ఉద్యోగులు , డి ఎల్ ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో హస్తం హవా..!

## 12 పంచాయతీలు కాంగ్రెస్ కైవసం....

## కొత్త సర్పంచ్‌లకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే...

సత్తుపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త

మూడో విడత స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో సత్తుపల్లి మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో హస్తం హవా విజయ పరంపర కొనసాగింది. ఎన్నికల ముందు రామానగరం, నారాయణపురం, రామ గోవిందాపురం ,పంచాయతీలు కాంగ్రెస్ ఏకగ్రీవంగా గెలుపొందింది. బుధవారం జరిగిన 18 గ్రామపంచాయతీ సర్పంచి, వార్డ్ నెంబర్లు ఎన్నికల్లో 9 గ్రామపంచాయతీలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా, నాలుగు పంచాయతీలను కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలుపొందారు. మరో ఐదు పంచాయతీలు బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల వ్యూహం ఫలితంగా మండలంలో అత్యధిక పంచాయతీలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులు వీరే.... కిష్టారం పంచాయతీ సర్పంచ్ గా,నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, రేజర్ల పంచాయతీ సర్పంచ్ గా భీమి రెడ్డి అరుణ, గంగారం గ్రామ సర్పంచ గా కాకర్ల రేవతి, పాకలగూడెం సర్పంచ్ గా ధారావత్ సునీత, సదా శివుని పేట సర్పంచ్ గా చాట్ల దుర్గ, కొత్తూరు సర్పంచ్ గా అయినంపూడి శ్రీనివాసరావు, యాతాల కుంట సర్పంచ్ గా తాటి ఈశ్వరి, గౌరి గూడెం సర్పంచ్ గా తోటకూర అనూష, రుద్రాక్ష పల్లి సర్పంచ్ గా పాయం నాగేంద్రబాబు, రామ గోవిందాపురం సర్పంచ్ గా మందపాటి మోనిక రెడ్డి, నారాయణపురం సర్పంచ్ గా, తేల్లూరిలక్ష్మి, రామనగరం సర్పంచ్ గా ఒంటెద్దు వెంకటమ్మ, లు కాంగ్రెస్ బలపర్చిన సర్పంచి అభ్యర్థులుగా విజయం సాధించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు అందరకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ రెబల్స్ సర్పంచ్అభ్యర్థులుగా విజయం సాధించిన బేతుపల్లి గ్రామ సర్పంచ్ గా దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) తుంబూరు గ్రామ సర్పంచ్ గా కుసం పూడి వీరబాబు, కాకర్లపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పొదిలి మారేశ్వర రావు, చెరుకుపల్లి గ్రామ సర్పంచ్ గా పొట్ట బాబురావు లు గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీ5 గ్రామ పంచాయతీల ను కైవసం చేసుకుంది. బుగ్గపాడు గ్రామ సర్పంచ్ గా బొడ్డు రోజా లక్ష్మి, సిద్దారం గ్రామ సర్పంచ్ గా తోటకూర మధు, తాళమడ గ్రామ





సర్పంచ్ గా సిరికొండ వంశీ, రేగళ్లపాడు గ్రామ సర్పంచ్ గా వడ్డంగి రవీందర్, కిష్టాపురం సర్పంచ్ గా తోటచర్ల భాను ప్రకాష్, లు గెలుపొందారు.

# నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 17:** ఇటీవల బూర్గంపాడు మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్ లు మర్యాదపూర్వకంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ ప్రజాభవన్ కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్బంగా వేపలగడ్డ సర్పంచ్ బొల్లి నిరాశ , ఉపసర్పంచ్ బర్ర రాములమ్మ, నకిరిపేట సర్పంచ్ సర్ప నాగమణి, మొరంపల్లి బంజర సర్పంచ్ బోర్ర సుభద్రలను ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పాలన సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డబ్బులు పోయే... పరువు పోయే...!

**మనోవేదనలో ఓటమి పాలైన అభ్యర్థులు**

**లక్షలు ఖర్చు పెట్టినా తప్పని ఓటమి**

**ప్రజలు ఎందుకు ఆదరించలేదని ఆరా...**

**ఓడిన వారు ఎంపీటీసీ పదవుల పై గురి...**

*నేలకొండపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

ఎలాగైనా పంచాయతీ ఎన్నికల్లో గట్టెక్కుతామనే అతి విశ్వాసంతో ఎన్నికల బరిలో పోటీకి దిగిన పలువురు ఓటమితో డీలా పడ్డారు. ప్రజల్లో తమకు మంచి గుర్తింపు ఉందని, ఇది ఓట్లు తెచ్చిపెడుతుందని, ఘన చరిత్ర కలిగిన రాజకీయ పార్టీల మద్దతు ఉంటే ఇక విజయం నల్లేరు పై నడకే అని భావించిన పలువురు ఓటమితో భంగపడ్డారు. ఆయా పార్టీల్లోని సర్పంచ్ అభ్యర్థులు తమ ఓటమిని జీర్ణించుకోలేక పోతున్నారు. మంచి ఫాలోయింగ్ ఉందని భావించి ఎన్నికల గోదాలోకి దిగి పలువురు చిత్తుగా ఓడిపోయారు. తాము చేసిన పనులను చూసి తిరిగి ప్రజలు పట్టం కడతారని భావించి పలువురు తాజా మాజీ సర్పంచ్, తాజా మాజీఎంపీటీసీలు ఎన్నికల్లో పోటీకి దిగిన వారు కొందరైతే, మరి కొందరు తమ మద్దతుతో ఇతరులను ఎన్నికల బరిలో నిలిపారు. అయినా వారిని ప్రజలు ఆదరించలేదు. దీంతో వారు నిరాశకు గురికాక తప్పలేదు. ఓటమిపాలైన వారు తీవ్ర మనోవేదకు గురయ్యారు. ఎన్నికల్లో అప్పులు చేసి ఖర్చు పెట్టిన డబ్బులు పోయే, ఓటమి పాలవడంతో పరువు కూడాపోయే అని పలువురు వాపోతున్నారు. సర్పంచ్ పదవి పై ఆశతో కొందరు ఎన్నికల్లో ఎలాగైనా పోటీ చేయాలనే ఉద్దేశంతో అప్పులు చేసి మరీ ఎన్నికల్లో పోటీ చేశారు. అయినా ప్రజలు ఆదరించలేదు. దీంతో ఇటు పదవి రాకుండా పోగా, అటు అప్పుల పాలయ్యారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో దారిలేక అయోమయంలో ఉన్నారు. పలువురు అభ్యర్థులు ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టకున్నా ప్రజలు ఆదరించడంతో విజయం సాధించారు. పదవి దక్కాలన్నా డబ్బే ముఖ్యం అనేది నిజం కాదని పలువురు అభ్యర్థుల విజయం తేల్చేసింది. నమ్మకంగా ఉన్న వారినే ఓటర్లు ఆదరిస్తారనేది వీరు సాధించిన విజయమే నిదర్శనం. రిజర్వుడు స్థానాల్లో అయితే, ఎక్కువ సంఖ్యలో పేదలే ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే, కొన్ని గ్రామ పంచాయతీలలో లక్షల రూపాయలు వెదజల్లిన అభ్యర్థులకు ప్రజలు తీవ్ర గుణపాఠం చెప్పారు.

కాగా, మరి కొన్ని గ్రామ పంచాయతీలలో డబ్బు, సామాజిక వర్గం నేపధ్యం, ప్రలోభాలు కొందరు అభ్యర్థులకు బాగానే కలిసి రావడం గమనార్హం. కొన్ని గ్రామాలలో రాజకీయ పార్టీలు బలంగా ఉన్నప్పటికీ ఆయా పార్టీల్లో నెలకొన్న అంతర్గత గ్రూపు రాజకీయాలు, వ్యక్తిగత స్వార్థం, పెత్తందారి పోకడలు, నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, రాజకీయాలతో అవగాహన లేని వారిని ఎన్నికల బరిలో నిలపడం, అప్పటికప్పుడు ఇతర రాజకీయ పార్టీల నుండి వచ్చిన వారిని అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలపడం ఓటమికి కారణాలుగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు గ్రామాల లోని రాజకీయ పరిస్థితుల పై అవగాహన లేని వారికి జిల్లా, మండల స్థాయిలో బాధ్యతలు కట్టబెట్టడం ఓటమికి మరొక కారణంగా చెప్పవచ్చు. ఏది ఏమైనా ప్రస్తుతం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు కొన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు ఒక గుణపాఠంగా చెప్పవచ్చు. అయితే, గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఓడిన సర్పంచ్ అభ్యర్థులు ఎంపీటీసీ పదవి పై గురి పెట్టారు. ఇందుకు కొన్ని ప్రధాన రాజకీయ పార్టీల జిల్లా స్థాయి నాయకులు ఓడిన అభ్యర్థులకు భరోసా ఇచ్చినట్లు సమాచారం. సర్పంచ్ పదవులకు ఓటమి పాలైన వారు వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీకి దిగాలని యోచిస్తున్నారు. ప్రజలు తమపై సానుభూతి చూపుతారనే నమ్మకంగా ఉన్నారు. ఇప్పటికే ప్రజల వైపు నుంచి తమకు హామీలు వస్తున్నట్లు ఓటమి పాలైన అభ్యర్థులు చెబుతున్నారు. ఓటమితో నేర్చుకున్న గుణపాఠం ఒక అనుభవ మంటున్నారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో ఓటమి పాలైన సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు ఏ మేరకు ఆదరిస్తారో వేచి చూడాల్సిందే... మరి.




## కూసుమంచి ప్రజాప్రతినిధులకు మంత్రి అభినందనలు..

*కూసుమంచి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :*

పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో కూసుమంచి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డుసభ్యులుగా కాంగ్రెస్ పార్టీనుంచి పోటీ చేసి గెలిచిన అభ్యర్థులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన కొండ క్రిష్ణవేణి, ఉపసర్పంచ్ చెన్ను వెంకటరమణ, వార్డు సభ్యులు కొక్కిరేణి రామనాథం ఒకటవ వార్డు, రావుల ఉమ మూడవ వార్డు, బోడపట్ల శ్రీవిద్య నాలుగవ వార్డు, అంతోటి వెంకన్న ఏడవవార్డు, మహ్మద్





రఫీ తొమ్మిదవవార్డు, బండారుపల్లి రమాదేవి పదవవార్డు నుంచి విజయం సాధించిన సభ్యులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సుపరిపాలన అదించాలని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ అందేలా పాటుపడాలని కోరారు. మండలకేంద్రంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి అహర్నిశలు పాటుపడిన నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, కూసుమంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామేపల్లి లో వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం

**ఆర్కేపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న ను సత్కరించిన అయ్యప్ప ట్రస్ట్**

**శబరిమలైకి తరలి వెళ్లిన అయ్యప్ప భక్తులు**

*కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లి లోని శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్స వం బుధ వారం వైభవంగా జరిగింది. అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో మొండ్రు పుల్లయ్య గురుస్వా మి, ఆరుద్ర బ్రహ్మం గురుస్వాముల ఆధ్వ ర్యంలో ఇరుముడి ఉత్స వం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. 41 రోజులు దీక్షలు ము గించుకొని భక్తులు శబరిమలైకి తరలి వెళ్తున్న నేపథ్యంలో అట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో మండల కేంద్రం మారుమోగిపోయింది. సాయిబాబా ఆలయం అయ్యప్ప స్వాము లు వారి బంధుమిత్రులు, గ్రామస్తులతో కిటకిటలాడిపోయింది. ఇరుముడి ఉత్స వంలో పాల్గొన్న రామకృష్ణాపురం నూతన సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న ను అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులు



ఇరుముడులతో శబరిమలైకి ప్రత్యేక వాహనాలను తరలి వెళ్లారు. వారికి గ్రామస్తులు, బంధుమిత్రులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మొండ్రు మురళి గురు స్వామి, అజ్మీర బిక్షం తదితరులు పాల్గొన్నారు.




## నామినేటెడ్ పోస్టుల పై దృష్టి పెట్టండి

**ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్ కు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు విజ్ఞప్తి**

*నేలకొండపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడే పార్టీ శ్రేణులకు నామినేటెడ్ పదవులు కట్టబెట్టే విధంగా వెంటనే చర్యలు చేపట్టి కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాదు నందు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కలిసి విజ్ఞప్తి చేశారు. నూలు ఒలికే రాట్నం మెమెంటోను ఆయన అందజేశారు. మీనాక్షి నటరాజన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల వివరాల ను తెలిపారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజల స్పందన గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. అన్ని స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కమిటీలు వెంటనే పూర్తి చేయాలని రాయల నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ ఆహ్వానం..

**20న ఖమ్మం జిల్లా 3వ మహాసభలకు కచ్చితంగా హాజరవుతానని**

**హామీ ఆహ్వానపత్రికను అందజేసిన టీడబ్ల్యూజేఎఫ్ బృందం**

*కూసుమంచి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :*

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మంజిల్లా మూడవ మహాసభలు ఎస్ కన్వెన్షన్ లో జరగనున్న నేపథ్యంలో నాయకులు బుధవారం మంత్రి పొంగులేటికి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో మహాసభల ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తప్పకుండా మహాసభలకు హాజరవుతానని హామీ ఇచ్చినట్లు జిల్లా బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రికలో భాగంగా పేర్కొన్న జర్నలిస్టుల డిమాండ్లను పరిశీలించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో జర్నలిస్టుల కుటుంబాలకు పూర్తి స్థాయి ఉచిత వైద్యం అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని... ఇలా పలు రకాల డిమాండ్లను టీడబ్ల్యూజేఎఫ్ ఆహ్వానపత్రికలో పొందుపరిచింది. వీటిపై మహాసభల సందర్భంగా స్పష్టమైన ప్రకటన చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ బృందం కోరింది. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రిని ఆహ్వానించిన యూనియన్ బృందంలో జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు జీ. వెంకటేశ్వర్లు, నాయకులు దువ్వా సాగర్, కూరాకుల గోపి, మధుప్రియ, జానిపాషా, పెండ్ర అంజయ్య, వీ6 కర్ణ, ఇమిడిశెట్టి సంతోష్, తదితరులు ఉన్నారు



# మూడో విడత పోలింగ్ ప్రశాంతం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### పటిష్టమైన బందోబస్తు మధ్య

### కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ

**కొత్తగూడెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు జిల్లాలో నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన విస్తృత ఏర్పాట్లు, భద్రతా చర్యల కారణంగా పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడో విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని అల్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీ ౹దేవిపల్లి, సుజాతానగర్, టేకులపల్లి, యెల్లందు మండలాలలో పోలింగ్ నిర్వహించబడింది. జిల్లాలో మొత్తం 1,75,074 మంది ఓటర్లు నమోదు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి 1,48,230 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో మొత్తం 84.67 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారని తెలిపారు. ఉదయం 9.00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 37,231 ఓట్లు పోలవగా ఇది 21.27 శాతం పోలింగ్‌గా నమోదైందని, ఉదయం 11.00 గంటల వరకు 1,09,155 ఓట్లు పోలై 62.35 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు మొత్తం 1,41,176 ఓట్లు పోలై 80.64 శాతం పోలింగ్ నమోదు కాగా, క్లోజ్ ఆఫ్ పోలింగ్ సమయానికి మొత్తం 1,48,230 ఓట్లు పోలై 84.67 శాతం పోలింగ్‌తో ఎన్నికలు ముగిశాయని కలెక్టర్ వివరించారు. మండలాల వారీగా పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లపల్లి




మండలంలో 88.09 శాతం, గుండాల మండలంలో 86.25 శాతం, జూలూరుపాడు మండలంలో 88.71 శాతం, లక్ష్మీ ౹దేవిపల్లి మండలంలో 80.86 శాతం, సుజాతానగర్ మండలంలో 89.32 శాతం, టేకులపల్లి మండలంలో 86.47 శాతం, యెల్లందు మండలంలో 80.65 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రి మరియు బ్యాలెట్ పేపర్లను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్యగా సంబంధిత కౌంటింగ్ కేంద్రాలకు తరలించామని, ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ పోలీసు శాఖ, ఎన్నికల అధికారుల సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు మధ్య సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉపయోగించిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, సంబంధిత రికార్డులు అన్నింటినీ నిబంధనల ప్రకారం సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

### పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా టేకులపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షి స్తూ, ఓటింగ్ సజావుగా జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాలట్ పేపర్లు, సీలింగ్ విధానం, ఓటర్ల రిజిస్టర్, పోలింగ్ సిబ్బంది హాజరు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక వసతులు త్రాగునీరు, ర్యాంప్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడిన జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరగేలా చూడాలని ఆదేశించారు. సమస్యాత్మక పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏ చిన్న లోపం కనిపించినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు, మండల స్థాయి అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# డ్రోన్ ద్వారా తక్కువ ఖర్చుతో లాభదాయక వరి సాగు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**బూర్గంపహాడ్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ ద్వారా విత్తనాలు మందులు పిచికారి చేయడంతో లాభదాయకమైన వరి సాగు చేయవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో డ్రోన్ సాంకేతికత ద్వారా నేరుగా వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .డ్రోన్ ద్వారా వరి విత్తనాల వెదజల్లే ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే తక్కువ ఖర్చుతో లాభదాయకంగా వరి సాగు చేయవచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా వరి విత్తనాలను నేరుగా వెదజల్లడం, అలాగే గడ్డి మందులు, పురుగుమందులను పిచికారీ చేయడం ద్వారా కూలీ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా సమయం ఆదా కావడంతో పాటు పంట స్థాపన సమానంగా జరిగి మంచి దిగుబడులు సాధించవచ్చని ఆయన అన్నారు. రైతులు ఈ విధమైన ఆధునిక




పద్ధతులను స్వీకరించి వ్యవసాయంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి భరత్ మాట్లాడుతూ, డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే విధానంలో సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే తక్కువ విత్తనాలు సరిపోతాయని, దీంతో విత్తన వ్యయం తగ్గుతుందని వివరించారు. ఈ విధానం ద్వారా సాగు ఖర్చులు కూడా గణనీయంగా తగ్గడంతో పాటు రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే ప్రత్యక్ష ప్రదర్శనను వీక్షి ంచి, ఈ ఆధునిక సాంకేతికత ప్రయోజనాలపై అవగాహన పొందారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రోన్ వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం రైతుల్లో ఆధునిక సాంకేతికతపై నమ్మకాన్ని పెంచి, తక్కువ ఖర్చుతో లాభదాయకమైన వరి సాగుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త శివ, ఏడిఏ తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఐ ఎల్ పి ఏ రాష్ట్ర న్యాయవాదుల సదస్సుకు జడ్జీలకు ఆహ్వానం

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**
ఈనెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగూడెం క్లబ్బులో జరగబోయే ఇండియన్ లాయర్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర న్యాయవాదుల సదస్సుకు జిల్లా కన్వీనర్ గోపికృష్ణ బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్.సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, అదనపు సీనియర్ జడ్జి కర్ణాటి కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.సుచరిత, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వనం వినయ్ కుమార్, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు లను శనివారం జరగబోయే సమావేశానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుంకర భానుప్రియ , పట్టుపల్లి నిరంజన్ రావు, అంబటి రమేష్, ఎండి సాధిక్ పాషా ,ఎర్రపాటి కృష్ణ , వి .హరి, ఎర్ర కామేష్, విజయ్ తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ పరిస్థితులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. జిల్లాలో పంచాయితీ ఎన్నికల మూడో విడత పోలింగ్ లో భాగంగా జూలూరుపాడు మండలం పాం కొల్లు, సుజాతనగర్ మండలం సర్వారం, లక్ష్మిదేవిపల్లి మండలం చాత కొండ, టేకులపల్లి, దాసుతండా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులలో ఉన్న పోలింగ్ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులంతా అప్రమత్తతో పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులంతా బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు.

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన..అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం

**ఏన్కూరు, డిసెంబర్17, ప్రభాతవార్త:**
మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగిన నేపథ్యంలో బుధవారం ఏన్కూరు మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం సందర్శించారు. మండల పరిధిలోని తూతక్క లింగ న్నపేట..కోదండరాంపురం తండా.. తిమ్మరావుపేట.. సూర్యతండా.. గార్లఓ డ్డు..అక్కినపురం తండా. .రేపల్లెవాడ.. భద్రుతండా..క్రిటికల్ పోలింగ్ కేంద్రా లలో బందోబస్తు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ప్రశాంత వాతావరణం లో జరిగిన ఎన్నికలు అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘి స్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు..స్థానిక ప్రజలకు..రాజకీయ నాయకులు.. సహకారం అందించాల ని ఆయన అన్నారు. సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమ తి లేదని..నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆ యన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.